నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట
ఆదివారం 1 ఫిబ్రవరి 2026 పేజీలు 8



# ఎన్నికల విధులలో ప్రిసైడింగ్ అధికారుల పాత్ర కీలకం

## జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి చంద్రశేఖర్



**నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** ఎన్నికల విధులలో ప్రిసైడింగ్ అధికారుల పాత్ర కీలకమని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి. చంద్రశేఖర్ అన్నారు. శనివారం నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణ లో ఉన్న ఉదయాదిత్య భవన్లో మున్సిపల్ ఎన్నికల ప్రీసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు ఉద్దేశించి ఏర్పాటు చేసిన ఎన్నికల శిక్షణ కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికలు పార్టీ ఆధారంగా జరుగుతాయని, అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో పాటించిన విధంగానే అన్ని నియమ, నిబంధనలు ఈ ఎన్నికలలో సైతం వర్తిస్తాయన్నారు. ఎన్నికలకు సంబంధించి డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో ఇచ్చే మెటీరియల్ ను పి ఓ లు జాగ్రత్తగా తనిఖీ చేసుకోవాలని ,బ్యాలెట్ బాక్స్ ల సీలింగ్ ప్రక్రియను నియమ నిబంధనల ప్రకారం అనుసరించి చేయాలని చెప్పారు. ప్రిసైడింగ్ అధికారుల డైరీని జాగ్రత్తగా రాయాలని , రెండు కాపీలు సిద్ధం చేసుకోవాలని, బ్యాలెట్ పేపర్ ఎకౌంటు చెక్ చేసుకోవడంతో పాటు ,ఓటర్లు బ్యాలెట్ పేపర్ తీసుకున్న తర్వాత తప్పనిసరిగా బ్యాలెట్ బాక్స్ లో ఓటు వేస్తున్నది లేనిది గమనించేందుకు ఒక ఏపీఓను నియమించాలని, పోలింగ్ కేంద్రంలోకి 5 గురు ఓటర్లను మించి అనుమతించవద్దని ,అంధులైన ఓటర్లకు సంబంధించి అనుమతించే సహాయకులు తప్పనిసరిగా 18 సంవత్సరాలు నిండిన వారై ఉండాలని, ఓటింగ్ కంపార్ట్మెంట్లో ఓటు వేసేందుకు ఇచ్చే మార్క్ తప్ప ఇతర ఏ వస్తువులు ఉండకూడదని తెలిపారు. ఎన్నికల ప్రక్రియను సిబ్బంది అందరూ సీరియస్ గా తీసుకోవాలని, ఎవరు తప్పులు చేయవద్దని ,నిర్లక్ష్యం గా ఉండవద్దని, ఒకవేళ ఎవరైనా తప్పు చేస్తే ఎన్నికల నియమ నిబంధనల ప్రకారం కఠినచర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.మున్సిపల్ ఎన్నికల జిల్లా సాధారణ పరిశీలకులు, రాష్ట్ర ఎస్సిఈ ఆర్ టి సంచాలకులు జి. రమేష్ మాట్లా డుతూ పిఒ, ఏపిఓలు ఎన్నికల విధులను సక్రమంగా నిర్వహించాలని, బ్యాలెట్ పేపర్ అకౌంట్ ,పిఓ డైరీ అన్ని ఖచ్చితంగా, జాగ్రత్తగా తప్పులు లేకుండా పూరించాలని ,అలాగే (మిగతావార్త 2వ పేజీలో)

# కాంగి రేసులో రెబల్స్

### జిల్లాలోని ఐదు మున్సిపాలిటీల్లో అదే పరిస్థితి

### బుజ్జగించేందుకు రంగంలోకి దిగిన నేతలు

### టికెట్ దక్కని ఆశావాహుల నామినేషన్లు

**సూర్యాపేట, మేజర్ న్యూస్:**

మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల ఘట్టం ముగిసింది. పార్టీల వారీగా బరిలో ఉండే అభ్యర్థులు ఎవరో స్పష్టత వచ్చింది. ఈక్రమంలో టికెట్ ఆశించి నిరాశకు గురైన అభ్యర్థులు రెబెల్స్ గా నామినేషన్ వేశారు. జిల్లాలోని సూర్యాపేట ,కోదాడ , హుజూర్నగర్ , తిరుమలగిరి , నేరేడుచర్ల మున్సిపాలిటీల్లో ప్రధానం గా కాంగ్రెస్ లో ఈ బెడద తీవ్రంగా ఉంది. వీరికి నచ్చ చెప్పేందుకు ముఖ్య నేతలు ప్రయత్నాలు ముమ్మరం చేశారు.

**మాకేం తక్కువ..**

మున్సిపాలిటీల్లో బలమైన అభ్యర్థులు ఎవరన్నది తేల్చేందుకు కాంగ్రెస్ పార్టీ మూడు నాలుగు సార్లు సర్వే చేయించింది. కాంగ్రెస్ అధికారంలో ఉండడంతో అన్ని వార్డుల్లో ఆశావాహుల సంఖ్య ఎక్కువగానే ఉన్న సర్వేలో అగ్రస్థానాన నిలిచిన వారిని అభ్యర్థులుగా ప్రకటించింది . ఫలితంగా టికెట్ దక్కని ఆశావాహులు చివరి వరకు తమ అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు నామినేషన్ వేశారు . దీంతో ఐదు మున్సిపాలిటీలోనూ కాంగ్రెస్ కు రెబల్స్ బెడద తప్పేలా లేదు. సర్వేలో సరైన నివేదిక రాకపోయినా తామేం తక్కువ కాదంటూ టికెట్ దక్కని ఆశావాహులు పోటీకి దిగడంతో వీరిని బుజ్జగించడం పార్టీ నేతలకు తలకు మించిన భారంలా మారనుంది.

**ఈ మూడు రోజులు కీలకం..**

నామినేషన్ల ఉపసంహరణకు వచ్చే నెల 3 వరకు గడువుంది. అప్పట్లో గా రెబల్స్ ను బుజ్జగించి బరినుంచి తప్పించాల్సి ఉంటుంది . అయితే కొందరు రెబల్స్ నామినేషన్ వేసింది మొదలు ప్రచారం కూడా ప్రారంభించారు. దీంతో పార్టీ ప్రకటించిన అభ్యర్థులకు కునుకు కరువైంది. బరిలో నిలిచిన వారు రెబల్స్ ను పోటీ నుంచి తప్పించాలంటూ ముఖ్య నేతలను వేడుకుంటున్నారు. ఈ పరిస్థితుల్లో పార్టీ అభ్యర్థికి బి ఫామ్ ఇవ్వడం .. మిగతా వారిని బరిలో లేకుండా నేతలకు కత్తి మీద స్వాముల మారనుంది. ఈ నేపథ్యన మున్సిపాలిటీల వారిగా రంగంలోకి దిగిన ముఖ్య నేతలు మరో మూడేళ్లు రాష్ట్రంలో పార్టీ అధికారంలో ఉంటుందని ఇతర పదవులు ఇస్తామని ప్రతిపాదనలతో రెబల్స్ ను శాంత పరచడం పై దృష్టి సారించారు.

# ఓటర్ల సమగ్ర జాబితాలో పెండింగ్‌లో ఉన్న సవరణలు వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్



**నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ఎస్ ఐ ఆర్ కార్యక్రమంలో భాగంగా పెండింగ్ లో ఉన్న సవరణలు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి. చంద్రశేఖర్ అన్నారు. శనివారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లతో ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ఇదే అంశంపై సమీక్ష నిర్వహించారు.

# ప్రత్యేక సమగ్ర సవరణ మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి

### రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

### వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న

### జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి హనుమంతరావు



**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్:** ప్రత్యేక సమగ్ర సవరణ మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలనిరాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు- కలెక్టర్లు, ఈ.ఆర్.ఓ.లతో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కు ముందు గా చేపట్టిన మ్యాపింగ్ ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో చేపడుతున్న ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులకు సహాయ సహకారాలు అందిస్తూ మ్యాపింగ్ ప్రక్రియ పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు ఇంటింటికి తిరిగి మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని, ఇందుకుగాను గ్రామపాలనఅధికారులు, ఇతర అధికారులను బూత్ స్థాయి అధికారులకు మ్యాపింగ్ లో సహాయకులుగా నియమించి మ్యాపింగ్ ప్రక్రియ త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో మాట్లాడి వారి పార్టీ నుంచి బూత్ స్థాయి ఏజెంట్లను నియమించేలా అవగాహన కల్పించాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో తిరుగుతూ మ్యాపింగ్ ప్రక్రియ చేపట్టాలని, బూత్ స్థాయి అధికారుల పర్యవేక్షకులు, ఏ ఈ ఆర్ ఓ లు వారికి మ్యాపింగ్ చేయడం లో సహాయ సహకారాలు అందించి ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా జరిగేలా పకడ్బందీగా ప్రక్రియ చేయాలని తెలిపారు. 40 సంవత్సరాల లోపల ఉన్న మహిళల మ్యాపింగ్ ను వారి తల్లిదండ్రుల వివరాల ఆధారంగా చేయాలని, బూత్ స్థాయి అధికారుల వివరాలు ప్రజలకు తెలిసేలా ప్రచారం నిర్వహించాలని తెలిపారు. పెండింగ్ లో ఉన్న ఫారం 6, 7, 8 దరఖాస్తులను త్వరిత గతిన పరిష్కరించాలని, బ్లర్డ్ ఫొటోస్, డబుల్ ఎంట్రీలపై దృష్టి సాధించాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ హనుమంత రావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి,ఎన్నికల అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# శిథిలా వ్యవస్థలో ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించి కొత్త స్తంభాలను నాటాలి

## సిపిఎం చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ



**చండూరు, మేజర్ న్యూస్:** మండల పరిధిలో వివిధ గ్రామాల్లో శిథిలా వ్యవస్థలో ఉన్న పాత స్తంభాలను తొలగించి కొత్త స్తంభాలను నాటాలని, అదేవిధంగా కరెంటు లూసు లైన్లసమస్యలను పరిష్కరించాలని సిపిఎం చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ అన్నారు. శనివారం చండూరు మండల పరిధిలోనినేర్మట గ్రామంలో కొన్ని కాలనీలో విద్యుత్ లూజు లైన్లను, ప్రధాన రహదారిపై శిథిలా వ్యవస్థలో ఉన్న పాతవిద్యుత్ స్తంభమును ( ఈదమ్మ గుడి వద్ద) ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నేర్మట గ్రామంలోఈదమ్మ గుడి వద్ద ఉన్న శిథిలా వ్యవస్థలో పాతబడి ఉన్న విద్యుత్ స్తంభంను వెంటనే మార్చాలని, ఆ స్తంభం నుండి ప్రధాన రహదారిపై కరెంటు తీగలు ఉండడం వాహనాలకు ఇబ్బందికరంగా మారుతుందని, ఎప్పుడు ఏమో జరుగుతుందోనని భయాందోళనకు ప్రజల గురవుతున్నారని, ఆ ప్రధాన రహదారిపై పాత స్తంభంను వెంటనే తొలగించి, కొత్త స్తంభమును నాటాలనిఆయన ప్రభుత్వాన్ని కోరారు. నేర్మట గ్రామంలో శిథిలా వ్యవస్థలో ఉన్నపాత స్తంభాలను తొలగించి వాటి స్థానంలో కొత్త స్తంభాలు నాటాలనిచేయాలని ఆయన అన్నారు. నేర్మట గ్రామంలో ముత్యాలమ్మ గుడి దగ్గర విద్యుత్ లూజు లైన్లు ఉన్నాయని వాటి దగ్గర కొత్త స్తంభాలను నాటాలని, ఆ కరెంటు తీగలనువెంటనే బిగించాలని ఆయన అధికారులను కోరారు. మండల వ్యాప్తంగా కొన్ని గ్రామాలలో విద్యుత్ లూజు లైన్లు ఉన్నాయని అదేవిధంగా శిథిలా వ్యవస్థలో ఉన్నపాత స్తంభాలు బదులుగా కొత్త స్తంభాలను అమర్చాలని ఆయన అన్నారు. గ్రామంలోని రైతులవ్యవసాయ బావుల వద్ద లూజు లైన్ల కారణంగా ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున అక్కడ కూడా విద్యుత్ స్తంభాలు నాటాలని, ఇటీవల కొత్తగా బోర్లు వేసిన రైతులకు ట్రాన్స్ఫార్మర్ దగ్గర నుంచి స్తంభాలు ఏర్పాటు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఓకే ట్రాన్స్ఫార్మర్పై పై ఎక్కువ మోటార్లు ఉండి వోల్టేజ్ సమస్యలు ఎదురవుతున్న ప్రాంతాల్లో అదనపు ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. కొత్తగా బోర్లు వేసిన రైతులు డీడీలు చెల్లించిన వెంటనే కొత్త ట్రాన్స్ఫార్మర్ మంజూరు చేయాలని ఆయనఅన్నారు. నేర్మట గ్రామంలో పాత బడి ప్రమాదకరంగా మారిన విద్యుత్ స్తంభాలను తొలగించి వాటి స్థానంలో కొత్త స్తంభాలను ఏర్పాటు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శిఈరటి వెంకటయ్య, సిపిఎం నాయకులుబల్లెం స్వామి, ఈరగట్ల సత్యనారాయణ, రావుల మల్లయ్య, బొడ్డుపల్లి సత్తయ్య, బురకల యాదయ్య, ముడిగ నరేష్, పాల్గొన్నారు.

# ఎన్నికల విధులలో ప్రిసైడింగ్ అధికారుల పాత్ర కీలకం

(మొదటిపేజీ తరువాయి)

వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రానికి సంబంధించిన బ్యాలెట్ పేపరే వచ్చింది లేనిది ఒకటికి రెండుసార్లు చూసుకోవాలని, ఎన్నికల సామాగ్రిని సైతం తనిఖీ చేసుకోవాలని, ఎన్నికల విధుల్లో తేడా వస్తే పివోలు బాధ్యత వహించాల్సి ఉంటుందని, ఇచ్చిన అన్ని ఫారమ్స్ పూర్తిగా నింపాలని తెలిపారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె . శ్రీనివాస్ పి ఓలకు ,ఏపీ ఓ లకు సూచనలు చేశారు .స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్, నల్గొండ ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, గృహనిర్మాణ శాఖ పిడి రాజకుమార్, డిఈఓ బిక్షపతి, మాస్టర్ ట్రైనర్లు ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు.

# ఓటర్ల సమగ్ర జాబితాలో పెండింగ్‌లో ఉన్న సవరణలు వేగవంతం చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణలో భాగంగా బిఎల్ ఓ లు తప్పనిసరిగా ఇంటింటి సర్వే నిర్వహించాలని , వారి పరిధిలో ఉన్న అన్ని ఇళ్లను సందర్శించి సమగ్ర ఓటరు సమాచారాన్ని పొందుపరచాలన్నారు. ఈ విషయంపై ఆర్డిఓలు బిఎల్ఓ లతో ప్రత్యేకించి సమీక్షించాలని చెప్పారు.బి ఎల్ ఓ లకు ఎక్కడైనా సహకారం అవసరమైతే సహాయం అందించాలన్నారు. పెండింగ్ లో ఉన్న ఫారం 6, 7, 7 ఏ పరిష్కారం పై తాసిల్దార్లు ప్రత్యేక దృష్టి సారించాలని ,ఈ విషయంపై వీడియో కాన్ఫరెన్స్ ఏర్పాటు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు.అంతకుముందు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి కలెక్టర్లతో ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ పి సమీక్షిస్తూ బి ఎల్ ఓ లు తప్పనిసరిగా ఖచ్చితంగా ఇల్లిల్లు తిరగాలని, బిఎల్ఓ సహకారం అవసరమైతే జిల్లా కలెక్టర్లు సహాయకుల ను నియమించాలని, ఓటర్ మ్యాపింగ్ లో తప్పు జరగకుండా చూసుకోవాలని, బూత్ ఏజెంట్ల నియామకం విషయమై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించాలని, పెండింగులో ఉన్న 6,7, లను పరిష్కరించి వాటి సంఖ్య తగ్గించాలని, ఒకే పోలికలు ఉన్న వివరాల తొలగింపు పై దృష్టి సారించాలని, వచ్చే నెల నాటికి ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ను పురోగతిలోకి తీసుకురావాలని కోరారు.రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇన్చార్జి అదనపు కలెక్టర్, నల్గొండ ఆర్ డి ఓ వై. అశోక్ రెడ్డి, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు కృష్ణమూర్తి, విజయ్, తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

# శాసనసభ్యులు జైవీర్ రెడ్డిపై నిరాధార ఆరోపణలు తగవు



**నాగార్జునసాగర్ ,మేజర్ న్యూస్:** నాగార్జునసాగర్ నియోజకవర్గ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి పై ఎం ఎల్ సి తీన్మార్ మల్లన్న చేస్తున్న నిరాధార మైన ఆరోపణలు ఎంత మాత్రం తగవని హాలియా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాలసాని చంద్రశేఖర్ యాదవ్ అన్నారు. శనివారం నాడు వారు నాగార్జునసాగర్ హిల్ కాలనిలోని విజయ విహార్ అతిథిగృహంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సర్వ శిక్షణ అభినయ్ కింద మంజూరైన 100 కోట్ల రూపాయలకు సంబంధించిన పనుల కాంట్రాక్టులలో సాగర్ శాసనసభ్యులు కుందూరు జై వీర్ పై వస్తున్న అవినీతి ఆరోపణలు అవగాహన రాహిత్యంతో కూడిన నిరాధారణ మైనవని అన్నారు. సర్వ శిక్షణ అభియన్ కింద మంజూరైన నిధులు, కాంట్రాక్టు ల విషయంలో అర్హులైన కంపెనీల నుండి టెండర్లు పిలువగా అర్హులైన కంపెనీలకే ఆ టెండర్లు దక్కాయని ఈ విషయంలో స్వయంగా ముఖ్యమంత్రి పర్యవేక్షణలో సంబంధిత అధికారుల నిర్ణయం మేరకు కేటాయించడం జరిగిందన్నారు. ఈ విషయంలో శాసనసభ్యులు కుందూరు జై వీర్ రెడ్డి అవినీతికి పాల్పడినారని వాక్యానించడం అవివేకమన్నారు. సర్వ శిక్షణ అభినయ్ ప్రాజెక్టు కింద మంజూరైన నిధుల టెండర్ల విషయంలో గాని టెండర్లు వచ్చిన కంపెనీలవిషయంలోగాని సాగర్ శాసనసభ్యులకు ఎటువంటి సంబంధం లేదని అన్నారు. ఎం ఎల్ సి తీన్మార్ మల్లన్న బీసీల సంక్షేమం కోసం చేసేది పోరాటం కాదని తన సంపాదనను పెంచుకోవడం కోసం చేసే ఆరాటం అని వారు విమర్శించారు. రాజకీయ స్వార్థం కోసం స్వలాభం కోసం కుందూరు జానారెడ్డి కుటుంబం పై బురద చల్లడం మానుకోవాలని వారు హెచ్చరించారు. తీన్మార్ మల్లన్న ఎమ్మెల్సీగా గెలవడంలో జానారెడ్డి కుటుంబం పాత్ర ఎంతో ఉందని అటువంటి కుటుంబంపై బురద చల్లాలని చూస్తే ఆ బురద తీన్మార్ మల్లన్న మీదే పడుతుందని అన్నారు. సాగర్ శాసనసభ్యులు జైవీర్ పై తీన్మార్ మల్లన్న చేసిన అవినీతి ఆరోపణలు ఉపసరించుకోవాలని లేకుంటే ప్రజాక్షేత్రంలో దోషిగా నిలబెడుతామని హెచ్చరించారు. యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు రాజా రమేష్ యాదవ్ మాట్లాడుతూ తీన్మార్ మల్లన్న బీసీల సంక్షేమ ముసుగులో బడుగు బలహీన వర్గాల దొరగా వ్యవహారిస్తున్నారు అని అన్నారు. ఈ సమావేశంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు ఉంగరాల శ్రీనివాస్, పగడాల నాగరాజు, చిన్ని, ఈర్ల రామకృష్ణ,మోహన్ నాయక్, శంకర్, జనార్దన్, ముజీబ్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# క్యాడర్ ఉండి లీడర్ లేక సతమతమవుతున్న హుజూర్ నగర్ మున్సిపాలిటీ

**హుజూర్ నగర్, మేజర్ న్యూస్:**




గత శాసనసభ ఉప ఎన్నికల్లో అనూహ్య రీతిలో భారీ మెజారిటీతో విజయం సాధించిన టిఆర్ఎస్ పార్టీ అనంతరం జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో భారీ మెజారిటీ సాధించి హుజూర్నగర్ మున్సిపల్ పీఠాన్ని కైవసం చేసుకుంది.తదనంతరం జరిగిన రాజకీయ పరిణామాలలో ముఖ్య నాయకులు శాసనసభ ఎన్నికల ముందు ఎన్నికల అనంతరం పార్టీ ఫిరాయించి అధికార కాంగ్రెస్లోకి వెళ్లడంతో హుజూర్నగర్ పట్టణంలో టిఆర్ఎస్ కు చుక్కాని లేని నావల ఎవరికి వారే యమ ునా తీరే అందరూ లీడర్లే చెప్పుకోటానికి కానీ పార్టీని కాపాడే లీడర్ లేడు అన్న వేదనతో బలంగా ఉన్న క్యాడర్ సైతం అయోమయంలో పడిపోవాల్సిన పరిస్థితి. ప్రస్తుత మున్సిపల్ ఎన్నికల పోరులో నువ్వా, నేనా అన్నట్లుగా పోటీ ఉండాల్సిన పరిస్థితి నుంచి కొన్ని కౌన్సిలర్ పదవులు అయినా చేజిక్కించు కోవాలన్న కొందరు లీడర్ల ప్రయత్నాలకే పరిమితమైపోయింది.ఇక అధికార పార్టీలో ఎవరికివారే చైర్మన్ అభ్యర్థులుగా వారి వారి అనుచరులతో బరిలోకి దిగుతున్న తరుణంలో అధికార కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ మంత్రి ఉత్తం అండదండలు ఎవరికి ఉంటే వారే చైర్మన్ అభ్యర్థి అయ్యే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తు న్నాయి. ఒకప్పుడు మునిసిపల్ పీఠాన్ని ఏలిన టిఆర్ఎస్ గౌరవప్రదమైన సీట్లు సాధించడంలో వారు చేసే ప్రయత్నం ఎంత మేరకు ఫలిస్తుందో వేచి చూడాలి మరి.

# పార్టీల వారీగా జాబితా ఆలస్యం..అభ్యర్థులలో ఆందోళన




**మోత్కూర్, మేజర్ న్యూస్:**మోత్కూర్ మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల పర్వం ముగిసినప్పటికీ పార్టీల వారీగా జాబితా ఆలస్యంతో అభ్యర్థులలో ఆందోళన మొదలైంది. ప్రధాన పార్టీలు తమ అభ్యర్థుల జాబితాలను విడుదల చేయకపోవడంతో అభ్యర్థుల్లో గందరగోళ పరిస్థితి ఏర్పడింది. కాంగ్రెస్, బిఆర్ఎస్ ఇరు పార్టీల్లోనూ పెద్ద సంఖ్యలో టిక్కెట్ ఆశావాహులు ఉన్నారు. బిజెపి పార్టీ తమ అభ్యర్థులను ఖరారు చేసింది. సిపిఎం అభ్యర్థి బిఆర్ఎస్ తో పొత్తు కుదుర్చుకొని ఎనిమిదవ వార్డులో పోటీలో ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన తర్వాతనే బిఆర్ఎస్ పార్టీ విడుదల చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. ఓ పార్టీలో పెద్ద నాయకుల మధ్య సఖ్యత కుదరకపోవడం,పార్టీ లోపల విభేదాలు, వర్గపోరా టాలు తీవ్రస్థాయికి చేరుకోవడంతో ఎవరి పేరు పెట్టినా మరో వర్గం అభ్యంతరం చెప్పే పరిస్థితి నెలకొన్నట్లు సమాచారం. ఈ అంతర్గత విభేదాల కారణంగానే అభ్యర్థుల జాబితా ఆలస్యం అవుతుందని అంతర్గత వర్గాల ద్వారా వినప డుతున్న సమాచారం.తమకు ఖాయం అని కొందరు చెబుతుండగా, చివరి నిమిషంలో వేరొకరి పేరు తెరపైకి వస్తుందేమోనన్న అనుమానం మరికొందరిని వెంటాడుతోంది. ఫలితంగా ప్రచారంలో ముందడుగు వేయాలా, వేయకూడదా అన్న సందిగ్ధంలో అభ్యర్థులు ఉన్నారు. జాబితా విడుదల కానీ కారణంగా అభ్యర్థుల నామినేషన్లు భారీగా నమోదు కావడంతో అసలు పోటీదారు లు నిర్ణయించడంలో పార్టీ పెద్దలపై ఒత్తిడి మరింత పెరిగింది.కొందరు అభ్యర్థులు మాత్రమే ప్రస్తుతం తాము ఆధిక్యంలో ఉన్నామనే భావనతో ప్రచారంలో కదులుతున్నారు. అయినా కూడా జాబితాలో వారి పేరు ఉంటుందా అని అనుమానాలు వెంటాడుతూనే ఉన్నాయి. మిగతావాళ్ళు మాత్రం జాబితా కోసం ఎదురుచూస్తూ ఒక వైపు ప్రచారం చేస్తూనే,మరో వైపు టిక్కెట్ వస్తుందా రాదో ఒకింత భయపడుతున్నారు. ఖర్చులతో కూడుకున్న ఎన్నికల ప్రచారం టిక్కెట్ రాకపోతే ఖర్చులు వృధా అవుతుందని అభ్యర్థులతో భయం వెంటాడుతోంది. ఒక్కో వార్డులో 10 మంది ఆశావాహులు ఇంటింటికి తిరుగుతుండడంతో ఓటర్ల దగ్గర కూడా గందరగోళం నెలకొంది. ఈ టిక్కెట్ల పంచాయతీ ఫిబ్రవరి 3 న తెగనుంది. అప్పటివరకు ఆందోళన కొనసాగనుంది.

## శాంతియుత ఎన్నికల నిర్వహణకు అవగాహన సమావేశం



**హాలియా, మేజర్ న్యూస్:** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో హాలియా పట్టణం, బొడ్రాయి బజార్, వార్డు నెం. 1లో నిష్పక్షపాతమైన, సమస్యలేని, శాంతియుత ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎన్నికల అవగాహన సమావేశం నిర్వహించబడినది. ఈ సమావేశానికి సుమారు 100 మంది ప్రజలు హాజరై ఎన్నికల ప్రక్రియ మరియు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (వీజజ) విషయమై అవగాహన పొందినారు. ఎస్సై సాయి ప్రశాంత్, పోలీస్ సిబ్బంది వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పుస్తక పఠనానికి మార్గం సుగమం చేసేవి గ్రంథాలయలు



**చౌటుప్పల్, మేజర్ న్యూస్:** పుస్తక పటనానికి మార్గం సుగమం చేసేవి గ్రంథాలయాలు అని అల్లాపురం గ్రామ సర్పంచ్ టేకుల మంజుల రెడ్డి అన్నారు. మండల పరిధి అల్లాపురం గ్రామంలో యువత ఎప్పటినుంచో ఎదురుచూస్తున్న గ్రంథాలయమును గ్రామ సర్పంచ్ టేకుల మంజుల-దిలీప్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... చిరిగిన చొక్కా అయినా వేసుకో కానీ ఓ మంచి పుస్తకం కొనుక్కో.. ఓ మంచి పుస్తకం స్నేహితుడితో సమానం.. పుస్తకం జీవితాన్ని మారుస్తున్నది. ఈ మాటలు మన పెద్దలు చెప్పిన మూటలు. పుస్తక పఠనానికి ఉన్నత ప్రాధాన్యత మరే దానికి లేదం టారు. అలాంటి పుస్తక పఠనానికి మార్గం సుగమం చేసేవి గ్రంథాలయాలు అని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలోఉప సర్పంచ్ బోయిని లింగ స్వామి యాదవ్,వార్డు సభ్యులు భూతం లింగస్వామి,ఎంజాల లింగస్వామి, సుర్కంటి స్వాతి, సామ సుమిత్ర, ఎంజాల అమృత, ఎంజాల శ్రీకాంత్, వల్లపు ప్రసన్న, పంచాయతీ కార్యదర్శి రజిత భారాస,భాజపా సీనియర్ నాయకులు పంచాయతీ సిబ్బంది ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**తుర్కపల్లి, మేజర్ న్యూస్:** గత కొన్ని రోజులుగా మండల కేంద్రంలోని దత్తాయిపల్లి, ఇబ్రహీంపూర్, తీర్మాలాపూర్, వాసాలమర్రి,దయ్యం బండ తండా, చిన్న లక్ష్మాపూర్,గోపాలపూర్ తో పాటు వివిధ గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఫారెస్ట్ ఉన్నత అధికారులు సూచించారు.అదేవిధంగా శుక్రవారం రాత్రి మండలంలోని చిన్న లక్ష్మాపూర్ గ్రామ రెవిన్యూ పరిధిలో బాసం బాయి వద్ద పులి సంచరిస్తున్నట్లు ఫారెస్ట్ అధికారులు పులి పాదముద్రల తో పాటు వివిధ రకాల ఆనావాళ్లను గుర్తించినట్లు తెలిపారు. చిన్న లక్ష్మాపూర్, గోపాల్పూర్, నాగయపల్లి,వాసాలమర్రి గ్రామాల ప్రజలు రైతులు ఎప్పటికప్పుడు అప్రమత్తతో ఉండి,పులి ఆనవాళ్లు గానీ అడుగులుగానే అవుపిస్తే గ్రామ ప్రజా ప్రతినిధులకు గాని ఫారెస్ట్ అధికారులకు గాని సమాచారం వెంటనే అందించాలని ,రైతులు బర్ల కాపరులు గొర్ల కాపరులు ఉదయం 8 ప్రాంతంలో వ్యవసాయ పొలాల వద్దకు ఒక్కరు కాకుండా గుంపులుగా వెళ్లాలని సాయంత్రం ఐదు గంటల వరకు ఇంటికి చేరుకోవాలి.పశువులను ఇంటి వద్దనే కట్టేసుకోవాలని కోరారు.నిర్లక్ష్యం వహించి ప్రజలు ప్రాణాల మీదికి తెచ్చుకోవద్దని తెలిపారు.పులి ఎక్కడ తిరుగుతుందని ఫారెస్ట్ అధికారులు గాలింపు చర్యలు చేపట్టారని తెలిపారు.

# మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలను తప్పుదోవ పట్టించేందుకే ఈ డ్రామాలు

### కేసీఆర్‌కు నోటీసులు ఇవ్వడం కాంగ్రెస్ దివాళా కోరుతనం
### ఇది రేవంత్ రాక్షసానందానికి నిదర్శనం
### మాజీమంత్రి జగదీశ్ రెడ్డి



సూర్యాపేటటౌన్, మేజర్ న్యూస్:కేసీబుఆర్‌కు నోటీసులివ్వడమంటే కాంగ్రెస్ దివాళా కోరుతనమే..ఇది కేవలం రేవంత్ రాక్షసానందానికి నిదర్శనమని మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రం లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం లో మాట్లాడారు. ఈ కేసులో కంప్లైంట్ దారులు లేరు.. నష్టపోయిన వారు లేరన్నారు. కేసు లేకుండానే విచారణ పనికిమాలిన చర్య అని వర్ణించారు. కాంగ్రెస్, బీజేపీ రెండూ ఏకమై కెసిఆర్ పై విషం కక్కుతున్నారని తెలిపారు. ఎన్నికలు వచ్చినప్పుడల్లా ఇటువంటి ఆరోపణలు వారికీ సహజమే అన్నారు. కాంగ్రెస్ లో మంత్రులు, వారి కుటుంబ సభ్యుల ఆరోపణలను కప్పి పుచ్చేందుకు ఈ విచారణ డ్రామాలు అని పేర్కొన్నారు. బెదిరింపులు, రాసలీలలు అంటూ ఒకరిమీద ఒకరి ఆరోపణలు నిజం కాదా అన్నారు. ఇది నిజంగా స్కీముల ప్రభుత్వం కాదు.. స్కాముల ప్రభుత్వమని ఏద్దేవా చేశారు. వాళ్ళ తప్పులను కప్పి పుచ్చుకునేందుకే ఇటువంటి నోటీసులు అన్నారు. కేటీఆర్, హరీష్, సంతోష్, ఇప్పుడు కెసిఆర్ పై విచారణ అంటూ హడావుడి చేస్తుంద్రు అన్నారు. కాంగ్రెస్ మంత్రి గాంధీభవన్ సాక్షిగా అపార్టీ నేతలపై చేసిన ఆరోపణలు నిజం కాదా అన్నారు. ఎటువంటి ఆధారాలు లేకుండా నోటీసులు సరికాదన్నారు. అధికారులు కూడా కాంగ్రెస్ పార్టీలో కలిసినట్లే మాట్లాడుతున్నరని చెప్పారు. ఆత్మభిమానం చంపుకుని కొంతమంది అధికారులు పనిచేస్తున్నారని మండిపడ్డారు. 65 ఏండ్లు దాటితే.. వారు కోరిన చోటకే వెళ్లి విచారించాలని చట్టం స్పష్టంగా ఉంది..కెసిఆర్ నివాసం ఎర్రవెల్లి అనేది అందరికీ తెలిసిందే అన్నారు. డీజీపీ, సీపీ, సిట్ అధికారులు ఎవరి వత్తిళ్లకు లొంగి పనిచేస్తున్నారో ప్రజలు గమనిస్తున్నరని పేర్కొన్నారు. ఒక మాజీ ముఖ్యమంత్రి, తెలంగాణ తెచ్చిన నాయకుడు కెసిఆర్ కు నోటీసులు ఎప్పుడివ్వాలనేది అధికారులకు తెలువదాన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలను తప్పుదోవ పట్టించేందుకే ఈ డ్రామాల న్నారు. స్మశానాలను ఫోటోలు దిగే కేంద్రాలుగా అభివృద్ధి చేషమన్నారు. పదేండ్ల అభివృద్ధిని చూసిన ప్రజలు సరైన నిర్ణయం తీసుకుంటారు.మంచినీళ్లు, మురుగు కాలువలు, రోడ్లు, పార్కులు, లైట్లు, మినీ ట్యాంక్ బండ్ లు, ఇలా ఎనలేని అభివృద్ధి చేసినమని చెప్పారు. జూరాల వద్ద క్రాప్ హాలిడే ప్రకటించడం దుర్మార్గమన్నారు. తమ హయాంలో కళకళ లాడిన తెలంగాణ మళ్లీ కరువులో కురుకుపోయే పరిస్థితి వచ్చిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్ని దొంగ వేశాలేసినా పట్టణ ప్రజలు బిఆర్ఎస్ కే పట్టం కడతారు..చట్టాన్ని గౌరవించే నాయకుడుగా కెసిఆర్ సిట్ కు సహకరిస్తరు.. మీరడిగిన సమాచారమిస్తరని తెలిపారు.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి
## తహసిల్దార్ జి చంద్రశేఖర్



**చివ్వేంల, మేజర్ న్యూస్:** సీఎం కప్ 2025 చివ్వెంల మండల స్థాయి క్రీడోత్సవాలు జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ,చివ్వెంల నందు నిర్వహించటం జరిగింది.కబడ్డీ, ఖో ఖో,వాలీబాల్,అథ్లెటిక్స్ లో పేరు నమోదు చేసుకున్న క్రీడాకారులకు ఆటల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని తహసిల్దార్ చంద్రశేఖర్ అన్నారు. క్రీడలద్వారా శారీరక,మానసిక ఆరోగ్యం బాగుంటుందని, స్నేహభావం, సమిష్టి తత్వం పెంపొందుతాయని ఎంపీడీవో చక్రాల సంతోష్ కుమార్ అన్నారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు మెడల్స్ ప్రధానం చేయడం జరిగింది. కార్యక్రమంలోఎంపీడీవో సంతోష్, ఎంపీఓ దయాకర్ ,ఎంఈఓ కళారాణి , చివ్వెంల గ్రామ సర్పంచ్ ఏర్పుల కళ్యాణి , ఉప సర్పంచ్ తుర్క మౌనిక , పిడి శ్రీనివాస్, ఉపాధ్యాయులు, కార్యదర్శులు క్రీడాకారులు పాల్గొన్నారు.

## పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**బొమ్మలరామారం, మేజర్ న్యూస్:** మండలంలో సోలిపేట గ్రామంలో శ్రీ సత్యసాయి సేవా సమితి మరియు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించి ఆవులు మరియు గేదెలకు ఉచితంగా గర్భకోశ వ్యాధి చికిత్స, దూడలకు నట్టల నివారణ మందులు, గొర్రెలు ఒమేకలకు లివర్ టానిక్ లు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని శ్రీ సత్యసాయి సేవా సమితి తరపున పశుసంవర్ధక శాఖ ఎడి డా. పున్నయ్య గారు'యాదాద్రి భువనగిరి జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డా.జానయ్య , ఎడి. డా.రమేష్, జలాల్ పూర్ పశు వైద్యాధికారి డా.అఖిల, జెవీవో. రేణుక, గోపాల మిత్రులు -సురేష్, శివ సాయి, మైత్రిమిత్ర- శ్రీకాంత్ నిర్వహించారు.

## 107 నామినేషన్లు చెల్లుబాటు

**మోత్కూర్, మేజర్ న్యూస్:** పురపాలక సంఘం పరిధిలో రెండవ సాధారణ ఎన్నికలకు సంబంధించి ఈ నెల 28నుంచి 30 వరకు స్వీకరించిన నామినేషన్లను శనివారం మున్సిపల్ అధికారులు పరిశీలన చేశారు. ఈ నామినేషన్ల ప్రక్రియలో భాగంగా దాఖలైన 107 నామినేషన్లు అన్ని సక్రమంగానే ఉన్నాయని మున్సిపల్ కమీషనర్ కె సతీష్ కుమార్ తెలిపారు శనివారం ఏలాంటి ఉపసంహరణలు జరగలేదని కమీషనర్ పేర్కొన్నారు. 80 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు.

## తిరుమలేష్ పరామర్శించిన బండ్రు శోభారాణి



**రాజపేట, మేజర్ న్యూస్ :** ప్రమాదవశాత్తు మంటలు అంటుకొని కాలిన గాయాలతో బాధపడుతున్న బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సట్టు తిరుమలేష్ ని తెలంగాణ రాష్ట్ర మహిళ సహకార అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి శనివారం వారి నివాసంలో కలసి పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రమాద ఘటనకు సంబంధించిన వివరాలు తెలుసుకున్నారు. ఆరోగ్యానికి సంబంధించి పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట మాజీ ఎంపీపీ దడిగే ఇస్తారి, బొంగోని ఉప్పలయ్య, ఎర్రగోకుల జశ్వంత్, పల్లెపాటి బాలయ్య, కందాల రంగారెడ్డి, పల్లె నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత



**చౌటుప్పల్, మేజర్ న్యూస్ :** మండల పరిధి గ్రామానికి చెందిన పెండ్యాల యాదమ్మకు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు మంజూరయ్యింది.ఈ సందర్భంగా శనివారం గ్రామసర్పంచ్ సురుగు గౌరి-శ్రీనివాస్ చేతులమీదుగా లబ్ధిదారుడికి చెక్కును అందజేశారు.కార్యక్రమంలో ఉపసర్పంచ్ అనూప్ రెడ్డి ,వరకాంతం జంగా రెడ్డి ,పన్నాల రాజి రెడ్డి ,బొమ్మ మైసయ్య పాల్గొన్నారు.

# బ్రాహ్మణ సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం సహకరించాలి

## తెలంగాణ బ్రాహ్మణ సంఘ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు పోచంపల్లి రమణారావు



**నల్లగొండ టౌన్, మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో సకలజనుల సర్వేలో 16 లక్షల బ్రాహ్మణ కుటుంబాలు ఉన్నట్లు లెక్కలు తేలుతున్నాయని, కనుక బ్రాహ్మ ణుల సంక్షేమానికి ప్రభుత్వం ఒక అడుగు ముందుకు వేసి, వారి అభివ ృద్ధికి కృషి చేస్తే రానున్న మున్సిపల్ ఎన్నికల్లో బ్రాహ్మణ జాతి అంతా కాంగ్రెస్ ప్రభుత్వానికి మద్దతు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని తెలంగాణ బ్రాహ్మణ సంఘ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు పోచంపల్లి రమణారావు అన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. బ్రాహ్మణ జాతి అభివృద్ధి చెందేలా రాష్ట్రంలోని బ్రాహ్మణులంతా ఏకం కావలసిన సమయం ఆసన్నమైందని అన్నారు., ఉభయ తెలుగు రాష్ట్రాలుగా రాష్ట్రాలు విడిపోయిన అనంతరం బ్రాహ్మణ సంఖ్యాబలం గణనీయంగా పెరిగిందని ఈ 16 లక్షల బ్రాహ్మణ జాతి ఐక్యం కావలసిన అవసరం ఉందని, ప్రధాని నరేంద్ర మోడీ బిసి అయి ఉండి కూడా అగ్రవర్ణాలలోని పేదలైన రెడ్డి, వెలమ, ఆర్య వైశ్య, బ్రాహ్మణ, మార్వాడి, కులాల కొరకు కేంద్ర ప్రభుత్వం కదిలి వచ్చి ఈ డబ్ల్యు ఎస్ రిజర్వేషన్ అమలుచేసిందని అదేవిధంగా రాష్ట్రంలో 16 లక్షల మంది బ్రాహ్మణులు, ఒకేసారి పిలుపు ఇస్తే అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పదిలక్షల మంది పేద బ్రాహ్మణులు ఉన్నారని వంట బ్రాహ్మణులుగా, పురోహితులుగా, అర్చకులుగా, పనిచేస్తున్నారని అన్ని వర్గాలతో మవే ఎకమై జీవనం సాగిస్తున్న బ్రాహ్మణులపై కొన్ని వర్గాలు చిన్నచూపు చూస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు, సమాజ హితం కొరకు సమాజ శ్రేయస్సు కొరకు ఉన్నటువంటి బ్రాహ్మణ జాతిని అణగారిన వర్గంగా గుర్తించాల్సిన పరిస్థితి ఏర్ప డిం దని అందుకు తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి బ్రాహ్మణ మేధావులు చర్చ జరపాలని ప్రభుత్వం దృష్టికి ఈ విషయం తీసుకువెళ్లాలని అన్నారు. గత ప్రభుత్వం నుండి ఈ ప్రభుత్వం వరకు బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని పోరాటాన్ని, కొనసాగిస్తూ ఉన్నామని ప్రస్తుత తెలంగాణబ్రాహ్మణ సంఘ సమాఖ్య కృషి చేస్తుందని బ్రాహ్మణ మేధస్సును అన్ని పార్టీలు వాడుకొని వదిలి వేస్తున్నాయి, ఇది చాలా బాధాకరమని అన్నారు, బ్రాహ్మణులు రాజకీయం గా ఆర్థికంగా సామాజికపరంగా అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని సర్వేజనా సుఖినో భవంతు అంటూ దీవించే బ్రాహ్మణులకు నామినేటెడ్ పోస్టులలో, కార్పొరేషన్ చైర్మన్, లలో స్థానిక మునిసిపల్ పోరులో అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు.

# తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఆధ్వర్యంలో కళాజాత అవగాహన కార్యక్రమం




**త్రిపురారం, మేజర్ న్యూస్:** త్రిపురారం మండలం బాబుసాపేట గ్రామంలో శనివారం నాడు తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో కళాజాత కార్యక్రమం నిర్వహించడం జరిగింది. దినికి బాధ్యత వహించినటువంటి గ్రామీణ బ్యాం కు మేనేజర్ స్వామి నాయక్ మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఒక్కరూ పొదుపులు చేసుకోవాలి, అదేవిధంగా పిఎంఎస్ బిఐ,పి ఎంజెబి వై, ఇన్సూరెన్సులు చేయించుకోవాలి మరియు ఎవరు కూడా సైబర్ మోసగాళ్ల చేతిలో మోసపోకూడదని మేనేజర్ తెలియజేయడం జరిగింది. అదేవిధంగా ఈ కార్యక్రమానికి మిర్యాలగూడ సిఎఫ్ఎల్ వారు కూడా అవగాహన కల్పించడం జరిగింది. మిర్యాలగూడ సి ఎఫ్ ఎల్ వారు కేవైసీల గురించి మరియు ఇన్సూరెన్స్ ల గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ స్వామి నాయక్, మిర్యాలగూడ సి ఎఫ్ ఎల్ పడిశల సైదులు హాజరు కావడం జరిగింది.

# ముగిసిన మున్సిపల్ ఎన్నికల నామినేషన్‌ల పరిశీలన

**-ఆమోదం పొందిన అన్ని నామినేషన్లు**

**-కొలిక్కిరాని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల జాబితా**

**-బీఫాంల కోసం ఎదురుచూస్తున్న ప్రధాన పార్టీల అభ్యర్థులు**



**హుజూర్ నగర్ టౌన్ మేజర్ న్యూస్:** మున్సిపల్ ఎన్నికల ప్రక్రియలో భాగంగా శనివారం నిర్వహించిన నామినేషన్ల పరిశీలన ముగిసింది. హుజూర్ న గర్ మున్సిపాలిటీ పరిధిలోని 28 వార్డులకు గాను 239 మంది అభ్యర్థులు దాఖలు చేసిన 293 నామినేషన్లు ఆమోదించబడ్డాయి. కాంగ్రెస్ పార్టీ, సిపిఐ ఎం, సిపిఐ పార్టీలు కూటమిగా ఏర్పడి ఎన్నికల్లో పోటీ చేస్తున్నాయి, పొత్తులో భాగంగా సిపిఐ కి రెండు, సిపిఎం కు ఒక వార్డు చొప్పున కేటాయింపు జరిగినట్లు తెలిసింది. కాగా పొత్తులో కేటాయించబడిన మూడు వార్డులు కాక మిగిలిన 25 వార్డులకు గాను అభ్యర్థులను ఖరారు చేసే ప్రక్రియలోనే కాంగ్రెస్ పార్టీ నాయకులు తలమునకలై ఉన్నారు. ఈనెల 3న మధ్యాహ్నం 3 గంటల సమయానికి నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ ముగిస్తుండడంతో ఆయా వార్డులలో బహుళ సంఖ్యలో దాఖలు చేయబడ్డ నామినేషన్లతో ప్రధానంగా పోటీలో ఉన్న అభ్యర్థులు తీవ్ర ఉత్కంఠకు గురవుతున్నారు. అంతేగాక ప్రధాన పార్టీలైన కాంగ్రెస్ ,బిఆర్ఎస్ పార్టీల అధిష్టానం నేటి వరకు బీఫాములను అభ్యర్థులకు అందించకపోవడం ఎవరికి వారుగా వ్యూహరచనలు చేస్తుండడంతో మున్సిపల్ ఎన్నికల సమరం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీలో వార్డుల పరిధిలో తీవ్ర పోటీ ఉండడంతో రాష్ట్ర మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి స్థానికంగానే ఉండి వివిధ సర్వేలు చేయిస్తూ స్థానిక నాయకత్వంతో చర్చలు జరుపుతున్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల జాబితా వెలువడగానే ఎటువం టి అసమ్మతి బయటపడకుండా తగిన జాగ్రత్తలు తీసుకునేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. అధికార, ప్రతిపక్ష పార్టీల నాయకుల వ్యూహ, ప్రతి వ్యూహాలతో మున్సిపల్ ఎన్నికలు ఎన్నడు లేనివిధంగా కొత్త రూపం సంతరించుకోవడం కొసమెరుపు. అయితే ఆయా వార్డులలో నామినేషన్లు దాఖలు చేసిన స్వతంత్ర ఇతర పార్టీల రెబల్ అభ్యర్థులను బుజ్జగించి నామినేషన్లను ఉపసంహరింప చేయడం ఆయా పార్టీలకు తీవ్ర తలనొప్పిగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# గుర్రపుతండా క్రికెట్ టీంను అభినందించిన సర్పంచ్



**కొండమల్లేపల్లి, మేజర్ న్యూస్:** నల్లగొండ జిల్లా కొండమల్లేపల్లి మండల పరిధిలో చెన్నారం గ్రామంలో శ్రీ చెన్నకేశవ స్వామి జాతర సందర్భంగా నిర్వహించిన ఉమ్మడి చెన్నారం గ్రామ పంచాయతీల క్రికెట్ టోర్నమెంట్ లో ప్రథమ బహుమతిని సాధించిన పన్ని తండా (గుర్రపు తండ గ్రామపంచాయతీ) కి చెందిన క్రికెట్ జట్టును గ్రామపంచాయతీ సర్పంచ్ సేవా నాయక్ క్రికెట్ టీం ను అభినందించారు.ఈ సందర్భంగా క్రీడాకారులను సర్పంచ్ రామవాత్ సేవానాయక్ అభినందించారు. క్రీడాకారులకు అన్ని విధాలుగా అండగా ఉంటానని తెలిపారు.ఈ కార్యక్రమంలో రామావత్ వినోద్ నాయక్,రాకేష్ ,నరేష్ ,నవీన్, పరమేష్,దేవా తదితరులు పాల్గొన్నారు.

# సమ్మక్క సారలమ్మలకు పటేల్ రమేష్ రెడ్డి ప్రత్యేక పూజలు



**పెన్ పహాడ్, మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి సమ్మక్క సారలమ్మ దేవత మూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల పరిధిలోని గాజుల మల్కాపురం గ్రామంలో అంగరంగ వైభవంగా సమ్మక్క సారలమ్మ జాతరకు శనివారం భారీగా భక్తులు తరలివచ్చి సమ్మక్క సారలమ్మను దర్శించుకున్నారు. కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి వెంకన్న నాయక్ తో కలిసి సమ్మక్క సారలమ్మ దర్శనం చేసుకుని దేవాలయ పూజారి నార బోయిన కృష్ణంరాజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. జాతర సందర్భంగా గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడుతూ సాంప్రదాయాలు, సంస్కృతులను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు, గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు .ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తున్నామని తెలిపారు. గాజుల మల్కాపురం గ్రామంలో అవసరమైన మౌలిక వసతుల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాతాల వెంకటరెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మామిడి వెంకన్న , సమ్మక్క సారలమ్మ దేవాలయ కమిటీ చైర్మన్ బండి మధుసూదన్ రెడ్డి , మాజీ డిసిసిబి డైరెక్టర్ ముదిరెడ్డి రమణారెడ్డి , మండల కాంగ్రెస్ నాయకులు కుందూరు వెంకటరెడ్డి, బెల్లంకొండ శ్రీరాములు, ముదిరెడ్డి రంగారెడ్డి, మాజీ ఎంపీటీసీ యాట ఉపేందర్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేరేడుచర్లలో రాజకీయం రసవత్తరం




**నేరేడుచర్ల, మేజర్ న్యూస్:** ఎవరు ఎప్పుడు మిత్రులవుతారో , ఎవరు ఎప్పుడు శత్రువులు అవుతారో , ముఖ్యంగా రాజకీయాల్లో చిరకాల మిత్రులు, చిరకాల శత్రువులు ఉండరు అన్న నానుడి నిజమైతోంది మున్సిపల్ ఎన్నికల వేళ తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల నగారా మోగగానే ఒక్కసారిగా నేరేడుచర్ల మున్సిపల్ రాజకీయాల్లో వాడి వేడి చర్చ కొనసాగింది.అప్పటివరకు ఎంతో మిత్రులుగా ఉన్న వివిధ పార్టీల నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న నాయకులు ఆయా పార్టీల అజెండా మేరకు వచ్చిన రిజర్వేషన్ల తో ఒకరిపై మరొకరు పోటీ చేసుకోవాల్సిన విచిత్రమైన పరిస్థితి ఏర్పడింది.దశాబ్దాలుగా ఉన్న స్నేహ సంబంధాలు రాజకీయాలతో ఒక్కసారిగా వేడెక్కి ఒకరిపై ఒకరు పోటీ చేసి , ప్రచారంలో దూసుకుపోతూ ఒకరిపై మరొకరు రాజకీయ విమర్శలు చేసుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది.ఈ పరిస్థితుల నేపథ్యంలో అధికార కాంగ్రెస్, ప్రధాన ప్రతిపక్షం బి ర్ ఎస్, సిపిఎం , తెలుగుదేశం, ఇలా అన్ని పక్షాల నుంచి అలాంటి పరిస్థితులు ఉత్పన్నమైన నేపథ్యంలోనేరేడుచర్ల ప్రజలకు రేపు ఏం జరగబోతుందో అన్న ఆసక్తికర పరిణామానికి తొలి అడుగు పడనుంది.నామినేషన్ల పర్వం పూర్తయి , ఉపసంహరణ సమయం వరకు వేచి చూస్తే ఎవరు పోటీలో ఉంటారో ఎవరు తప్పుకుంటారో ఒకవేళ తప్పనిసరి బరిలో నిలుచుంటే పోటీ ఎలా ఉండబోతుందో అన్న ఆసక్తి నెలకొంది.

# దివ్యాంగుల ఉపకరణాలకు దరఖాస్తుల ఆహ్వానం

**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్:** 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను తెలంగాణ దివ్యాంగుల సహకార సంస్థ ద్వారా జిల్లాలోని దివ్యాంగుల ఉపకరణాలకు జిల్లాలోని అర్హులు దరఖాస్తు చేసుకోవాలని కె. నరసింహారావు జిల్లా సంక్షేమ అధికారి, మహిళ, శిశు, వికలాంగుల వయోవృద్ధుల శాఖ, యాదాద్రి భువనగిరి సూచించారు.మొబైల్ బిజినెస్ బ్యాటరీ ట్రైసైకిళ్లు. హైబ్రిడ్ వీల్చైర్ అటాచ్మెంట్లు, ల్యాప్?టాప్?లు (డిగ్రీ, ఉన్నత విద్య).ల్యాప్?టాప్?లు (సాంకేతిక విద్యార్థులకు).ట్యాబ్లు తేదీ:30-01-2026 నుండి చివరి తేదీ:10-02-2026 వరకు పొడగించడమైనది. కావున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని.జిల్లా పరిధిలోని అర్హులు టీజీ ఓబీ ఎంఎంఎస్ పోర్టల్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.

## కర్ల రాజేష్ మృతికి బాధ్యులైన పోలీసులపై చర్యలు తీసుకునే వరకు పోరాటం ఆగదు



**చింతలపాలెం మేజర్ న్యూస్:** కర్ల రాజేష్ మృతికి కారణమైన పోలీసు శాఖ సంబంధిత శాఖలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ అన్నారు. చింతలపాలెం మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో నిర్వహించిన మాదిగల మహాసభకు ముఖ్య అతిథిగా మందకృష్ణ మాదిగ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు రాకేష్ కుమార్ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ కర్ల రాజేష్ లాకప్ డెత్ ఘటనపై ఉత్తమ్ దంపతులు మౌనం వీడాలని, లేదంటే రాజీనామా చేసి మళ్లీ ఎన్నికలకు రావాలని మంద కృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. కర్ల రాజేష్ మరణానికి కారకులైన చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డిని ఉత్తమ్ దంపతులే కాపాడుతున్నారని ఆయన ఆరోపించారు. అక్రమ నిర్బంధం, చిత్రహింసల వల్లే చనిపోయాడని, అందుకు సంబంధించిన బలమైన సాక్ష్యాలు తమ వద్ద ఉన్నాయని చెప్పారు. రాజేష్?ను చట్టవిరుద్ధంగా కస్టడీలోకి తీసుకుని, తీవ్రంగా చిత్రహింసలు పెట్టడంవల్లే ఆరోగ్యం క్షీణించి మరణించాడని అన్నారు. కోదాడ రూరల్ సీఐని సస్పెండ్ చేసిన పోలీసు ఉన్నతాధికారులు, ప్రధాన బాధ్యు డైన ఎస్సై సురేష్ రెడ్డిని మాత్రం సస్పెండ్ చేయడం లేదని విమర్శిం చారు. సురేష్ రెడ్డిని కాపాడుతున్నది ఉత్తమ్ దంపతులేనని ఆరోపించారు. లాకప్ డెత్ జరిగి 70 రోజులు అయినప్పటికీ ఉత్తమ్ దంపతులు ఎందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నించారు. కర్ల రాజేష్ మృతికి బాధ్యులైన పోలీసులపై చర్యలు తీసుకునే వరకు పోరాటం ఆగదని స్పష్టం చేశారు. ఫిబ్రవరి 5న సూర్యాపేటలో "ఛలో సూర్యాపేట"కు పిలుపునిస్తూ, మాదిగలతో పాటు ఇతర సామాజిక వర్గాల ప్రజలుతరలిరావాలని కోరారు. ఎమ్మార్పీఎస్ జాతీయ అధికార ప్రతినిధి బొర్ర భిక్షపతి మాదిగ , ఎంఎస్పి జాతీయ నాయకులు వేల్పుల సూరన్న, ఎంఎస్?పి రాష్ట్ర నాయకులు కొండపల్లి ఆంజనేయులు, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు బాల చంద్రుడు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు రాకేష్ కుమార్, బిఆర్ఎస్ నాయకులు మాజీ వైస్ ఎంపీపీ పోల్నెడి శ్రీనివాసరావు, బీజేపీ మండల అధ్యక్షులు విజయ్, గిరిజన హక్కుల సమితి నగేష్ రాథోడ్, జియాలుద్దీన్, గ్రామ అధ్యక్షుడు చింత్రియాల గోపి, గోవిందు నరేష్ మాదిగ, బచ్చలకూరి ప్రసాద్, రవి, చిలక ఏసు, సురేందర్, ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు.

## వేణుగోపాల స్వామి దేవాలయంలో పూజలు



**చింతపల్లి, మేజర్ న్యూస్:** గోడకొండ్ల శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయంలో ప్రతినిత్యం వైష్ణవ ఆచార సంప్రదాయ ప్రకారం పూజ కార్యక్రమాలు నిర్వహిస్తు న్నట్లు ఆలయ ధర్మకర్తలు తెలిపారు.. శనివారం ఆలయంలో దేవస్థాన కమిటీ చైర్మన్ అలవాల. జంగయ్య గౌడ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయుడు శ్యాంసుందర్, ఆలయ ప్రధాన పూ జారి వైద్యుల .ప్రవీణ్ కుమార్ శర్మ, ధర్మకర్తలు ఇడు కుళ్ళ. రామ్మోహన్, కడారి .జంగయ్య, గ్యార .ఉమా యాదయ్య, సురిగి. వెంకటయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు. అదేవిధంగా గోడకొండ్ల వెంకటేశ్వర్ నగర్ కొండపైన శనివారం సందర్భంగా భక్తులు పోటెత్తారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థప్రసాదాలు ఏర్పాటు చేశారు. పాండ్యన్ పంతులు భక్తులు తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా భక్తులు మాట్లా డుతూ ఇంత పెద్ద గుట్ట ఉండడం మన అదృష్టం అని, ఆ కలియుగ వెంకటే శ్వర స్వామి ప్రసాదించిన వరమని, ఆలయ కమిటీ చైర్మన్, ధర్మకర్తలు పర్యవేక్షించి ఆలయ అభివృద్ధికి పాటుపడాలని వారు తెలిపారు. అదేవిధంగా నీటి సౌకర్యం, వరండా సౌకర్యం కల్పిస్తే భక్తులు ఎక్కువ సంఖ్యలో వచ్చే అవకాశం ఉందని వారు అన్నారు. అమావాస్య ,ప్రతి శనివారం అన్న ప్రసాద వితరణ ఏర్పాటు చేయాలని వారు కోరారు.

## గ్రామీణ క్రీడాకారులకు ప్రోత్సాహం సీఎం కప్

**మునగాల, మేజర్ న్యూస్ :** సీఎం కప్ తో గ్రామీణ క్రీడాకారులకు ప్రోత్స హించడానికి రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్ క్రీడలను నిర్వహిస్తుందని మండల తాసిల్దార్ సరిత అన్నారు, శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి క్రీడలను తాసిల్దార్ సరితా, ఎంపీడ ీవో దీన్ దయాళ్ రమేష్ ప్రారంభించారు, వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత యువతలో క్రీడా ప్రతిభను వెలికితీయడంలో సీఎం కప్ క్రీడలు ఎంతో ఉపయో గపడతాయని, క్రీడలు క్రమశిక్షణ, ఆరోగ్యం, నాయకత్వ లక్షణాలను పెంపొంది స్తాయని పేర్కొన్నారు, గ్రామస్థాయి నుండి మండల స్థాయి, నియోజకవర్గస్థాయి, జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయి వరకు క్రీడాకారులు రాణించి మున గాల మండల కి మంచి పేరు ప్రతిష్టలు తీసుకొని రావాలని ఆకాంక్షించారు, అనంతరం నియోజకవర్గ సాయికి ఎన్నికైన చెస్ అండర్ 15 బాలికలు మొదటి బహుమతి బంగారపు వేదశ్రీ ట్రినిటీ స్కూల్ మునగాల, రెండో బహు మతి కాశి భువనేశ్వరి మాంటిస్సోరి స్కూల్ ఆకుపవల, అండర్ 19 బాలికలు మొదటి బహుమతి త్రివేణి కేజీబీవీ మునగాల, బాలుర విభాగంలో చెస్ విభాగంలో మొదటి బహుమతి రామ కిరణ్ మాంటిసోరి స్కూల్ ఆకుపాముల, వాలీబాల్ విభాగంలో బాలురు మొదటి బహుమతి మాంటిసోరి స్కూలు ఆకుపాముల, రెండో బహుమతి జడ్పీహెచ్ఎస్ మునగాల, కబడి విభాగంలో కోదండరాంపురం, రెండవ బహుమతి మునగాల, ఖోఖో పోటీలో మొదటి



బహుమతి కేజీబీవీ మునగాల, రెండో బహుమతి జెడ్పిహెచ్ఎస్ మునగాల, విభాగంలో మొదటి బహుమతి బాలుర విభాగంలో జడ్పిహెచ్ఎస్ మునగాల, ఈ క్రీడాకారులు కోదాడలో నిర్వహిస్తున్న నియోజకవర్గ స్థాయికి ఎంపిక అయినట్లు విద్యాధికారి పి.వెంకటేశ్వర్లు తెలిపారు,ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి పి.వెంకటేశ్వర్లు, సర్పంచులు నల్లపాటి ప్రమీల శ్రీనివాస్, కొలిశెట్టి రాంబాయమ్మ బుచ్చి పాపయ్య, సుంకరి పిచ్చయ్య, మట్టయ్య, వేమూరి సత్యనారాయణ, చల్లా గురవయ్య, గ్రామ సర్పంచులు, పీఈటీలు, ఉపాధ్యా యులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## జిపిఓపై దాడి చేసిన వారిని వెంటనే శిక్షించాలి

**రామన్నపేట, మేజర్ న్యూస్ :**



గ్రామ పాలనఅధికారిపై దాడి చేసిన వారిని వెంటనే శిక్షించాలని గ్రామ పాలన ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా కమిటీ ఉపాధ్యక్షుడు రొయ్యల నరసింహ డిమాం డ్ చేశారు. ఈ మేరకు శనివారం రామన్నపేట తాసిల్దార్ లాల్ బహుదూర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహా బుబాబాద్ జిల్లా గూడూరు మండలం గ్రామ పాలన ఆఫీసర్ షేక్ అబ్బాస్ పై ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన వారు విధి నిర్వహణలో భాగంగా ప్రభుత్వ భూమిని కాపాడడం కై తాసిల్దార్ ఆదేశాలనుసారం, ఫీల్డ్ మీదికి వెళ్లిన గ్రామ పాలన అధికారి సిబ్బందిపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిపిఓల సంఘం నాయకులు కొమ్ము నరసింహ, శ్రీనివాస్, యాదయ్య, బిక్షపతి, లక్ష్మీదేవి, అనిత, జగదీశ్వరి, రాధిక పాల్గొన్నారు.

## నంది అవార్డు అందుకున్న అర్చకుడికి సన్మానం



**హుజూర్ నగర్ రూరల్, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలో గల శ్రీఆదివరహా లక్ష్మీనరసింహ వేణుగోపాలస్వామి దేవాలయంలో ఆలయ అర్చకుడిగా విధులు నిర్వహి స్తున్న ముడుంబై హరీష్ కుమార్ చార్యులు ఇటీవల హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో రుద్ర ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో జరిగిన స్వర్ణ నంది అవార్డు ప్రధాన ఉత్సవాల్లో భాగంగా ప్రధాన అర్చక విభాగంలో రాష్ట్రస్థాయి ఉత్తమ ప్రధాన అర్చకుడిగా నందిఅవార్డును అందుకోవడం జరిగింది.శనివారం బిఆర్ నాయకులు షేక్ అలీ ఆధ్వర్యంలో నంది అవార్డు అందుకున్న అర్చకుడైన హరీష్ కుమార్ చార్యులను శాలువా, పూల మాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా అలీ మాట్లాడుతూ హరీష్ కుమార్ చార్యుల కుటుంబం ఆలయ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని కొని యాడారు.కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు గువ్వల వీరయ్య ఆవుల వెంకటయ్య,మాడుగుల పరశురాం, కీర్తి వీరబాబు, సోమగాని వరప్రసాద్ సురభి శివఆవుల శేఖర్ పాల్గొన్నారు.

## సీఎం కప్ క్రీడా పోటీలు ప్రారంభం



**గుర్రంపోడ్, మేజర్ న్యూస్:** గుర్రంపోడ్ మండలం లో తెలంగాణ మోడల్ స్కూల్ లో శనివారం మండల స్థాయి సీ.ఎం కప్ క్రీడా పోటీలు మొదల య్యా యి. ఎంపీడీవో మహేష్ అధ్యక్షతన జరుగుతునా ఈ కార్యక్రమానికి జిల్లా పంచాయతీ అధికారి శంకర్ నాయక్, మండల తహసీల్దార్ కరుణశ్రీ, మండల విద్యాధికారియాదగిరి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.అతిథులందరూ కలిసి క్రీడాజ్యోతిని వెలిగించి, రిబ్బన్ కట్ చేసి పోటీలను అధికారికంగా ప్రారంభిం చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీ రక దృఢత్వానికి ఎంతో తోడ్పడతాయని తెలిపారు. ముఖ్యంగా మన గుర్రం పోడు మండల క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో రాణించి,ఇక్కడి నుండి జాతీయ స్థాయి వరకు వెళ్లాలని, దేశ స్థాయిలో ప్రతిభ చాటాలని వారు పిలుపుని చ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ జాల యాదయ్య, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, కురాకుల లింగయ్య, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్, పీఈటీలు, కరాటే శిక్షణ మాస్టర్స్, రేపాక అనురాధ.శివ మండలంలోని వివిధ గ్రామాల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సూర్య ఎఫెక్ట్
## డ్రైనేజీని శుభ్రం చేయించిన అధికారులు



**రామన్నపేట, మేజర్ న్యూస్:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట పట్టణ కేంద్రంలో జనావాసాల మధ్య కంపు కొడుతున్న డ్రైనేజ్ రోగాల బారిన పడుతున్న ఎస్సీ కాలనీ ప్రజలు అనే వార్త 29 /1/ 2026 శుక్రవారం రోజున కాగా గ్రామపంచాయతీ అధికారులు పాలకమండలి వెంటనే స్పందిస్తూ రహదారిని డోజర్ తో క్లీన్ చేయించి చెత్తాచెదారం లేకుండా చేయడం జరిగిం ది. ఈసందర్భంగా పలువురు సూర్యా దినపత్రిక కు ధన్యవా దాలు తెలియ జేశారు, నిత్యం ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు పాలకులకు అధికారు లకు నిజం నిర్భయంగారాస్తూ చైతన్యపరుస్తున్నందుకు పలువురు అభినందించారు.

# కర్ల రాజేష్ మృతికి కారకులైన అందరిని సస్పెండ్ చేయాలి

## జిల్లా ఎస్పీ పై అట్రాసిటీ కేసు నమోదు చేసి బదిలీ చేయాలి

**సూర్యాపేట టౌన్, మేజర్ న్యూస్ః** రాజ్యాంగం, చట్టాలు అనేవి పోలీసులకు, సామాన్య ప్రజలకు సమానమే అని బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రం అంబేద్కర్ విగ్రహం రైతు బజార్ వద్ద కర్ల రాజేష్ హత్యను నిరసిస్తూ ఎమ్మార్పీఎస్, విద్యార్థి సమైక్య ఆధ్వర్యంలో మానవహార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. కోదాడలో జరిగిన కథ ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి చాలా బాధాకరమైన అన్నారు. పోలీసుల చేత చిత్రహింసల గురై రాజేష్ అనే దళిత మాదిగ జాతి బిడ్డ చనిపోయాడు అని అన్నారు. రాజేష్ చనిపోవడానికి చిలు కూరి ఎస్సై సురేష్ రెడ్డి, కోదాడ రూరల్ సీఐ, డిఎస్పి శ్రీధర్ రెడ్డి, జిల్లా ఎస్పీ నరసింహ కారణం అని అన్నారు.చట్టాలు పోలీసులకు వర్తించవు అనే విధంగా ప్రవర్తించారని అన్నారు. ఆయన చేయని నేరానికి పోలీసు వాళ్ళు అక్రమంగా అరెస్టు చేసి చిత్రహింస గురిచేసి చంపారని అన్నారు. అతని చావుకు మొదటి కారణం పోలీసులే అని అన్నారు. నేరానికి పాల్పడిన పోలీసులను తప్పించడం కోసం జిల్లా ఎస్పీ సూర్యపేట డిఎస్పి ని అక్కడికి పంపించి పోలీసుల మీద పెట్టిన కేసును ఉపసంహరించుకోవాలని ఎనిమిది లక్షలు ఇచ్చారని కానీ దానికి తల్లి ఒప్పుకోకుండా నా కొడుకు చావుకు కారణమైన అందరిని అరెస్టు చేయా లని తల్లి డిమాండ్ చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీ య అధ్యక్షులు మున్నంగి నాగరాజు మాదిగ, ఎమ్మెస్పీ రాష్ట్ర కోఆర్డినేటర్ ఇంజం



వెంకట్ స్వామి మాదిగ ,జిల్లా ఇన్చార్జి బచ్చలకూరి వెంకటేశ్వర్లు మాదిగ, ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు రాజన్న మాదిగ, సమన్వయకర్త చింతలపాటి చిన్న శ్రీరాములు మాదిగ, ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి బొజ్జ సైదులు మాదిగ, చింత సతీష్,విద్యార్థి సంఘం జాతీయ కార్యదర్శి పల్లెర్ల సుధాకర్ మాదిగ ,విద్యార్థి సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి కొమ్ము శేఖర్ మాదిగ, మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా కన్వీనర్ పండింటి నవీన్ మాదిగ, నాయకులు రావు గళ్ళ బాబు మాదిగ, ములకలపల్లి రవి మాదిగ, పెంటోల్ల నరసింహ మాదిగ, మడుపు శ్రీనివాస్ మాదిగ ,ఇరిగి శ్రీశైలం మాదిగ, బొడ్డు విజయ్ కుమార్ మాదిగ, చెరుకుపల్లి కిరణ్ కుమార్ మాదిగ, మొండికత్తి గోపి మనోజ్ మాదిగ, విద్యార్థి నాయకులు వేల్పుల స్వరూప, నాగమణి, స్రవంతి, కాసర్ల జ్యోతి, మహేష్. ఆర్ వెంకటేష్, నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి



**చింతపల్లి, మేజర్ న్యూస్ః** గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్ కావా లని గోడకండ్ల సర్పంచ్ కే.వెంకటయ్య అన్నారు. చింతపల్లి మండలం గోడ కొండ్ల,విటి నగర్ సాగర్ హైవే పైన ప్రజల అభ్య ర్థన మేరకు స్ట్రీట్ లైట్లు గోడకొండ్ల సర్పంచ్ వెంకటయ్య రిపేర్ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామసమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తేవాలని, తమ పాలకవర్గంతో చర్చించివెంటనే పనులు చేయిస్తానని ఆయన అన్నారు. విద్యుత్‌శాఖ సిబ్బంది ,గ్రామపంచా యతీ సిబ్బంది తదితరులు ఉన్నారు. అదేవిధంగా సాగర్ హైవే డివైడర్ పైన వ్యాపారస్తులు , ప్రజలు చెత్త కవర్లు వేస్తున్నారని ఇది మంచి పద్ధతి కాదని, గ్రామపంచాయతీ బండి వచ్చిన పుడు ప్రతి ఒక్కరు ఇంటి దగ్గర ఉండే ఆ బండిలో వేయాలని వారు తెలిపారు. డివైడెడ్ పైన ఆహార పదార్థాలు పెట్టడం వలన కుక్కలు తిని రోడ్డుపైన వేస్తు న్నాయని, దీనివల్ల యాక్సిడెంట్లు జరుగు తాయని ఆయన ప్రజలకు సూచిం చారు. మన గ్రామాన్ని చెత్త రహిత గ్రామంగా చేద్దామని ఆయన అన్నారు.

## మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలు ప్రారంభం

**గుర్రంపోడ్, మేజర్ న్యూస్:**



గుర్రంపోడ్ మండలం లో తెలంగాణ మోడల్ స్కూల్ లో శనివారం మండల స్థాయి సీ.ఎం కప్ క్రీడా పోటీలు మొదలయ్యాయి.ఎంపీడీవో మహేష్ అధ్య క్షతన జరుగుతునా ఈ కార్యక్రమానికి జిల్లా పంచాయతీ అధికారి శంకర్ నాయక్, మండల తహసీల్దార్ కరుణశ్రీ, మండల విద్యాధికారి యాదగిరి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.అతిథులందరూ కలిసి క్రీడాజ్యోతిని వెలిగించి, రిబ్బన్ కట్ చేసి పోటీలను అధికారికంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక దృఢత్వానికి ఎంతో తోడ్పడతాయని తెలిపారు. ముఖ్యంగా మన గుర్రంపోడు మండల క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో రాణించి,ఇక్కడి నుండి జాతీయ స్థాయి వరకు వెళ్లాలని, దేశ స్థాయిలో ప్రతిభ చాటాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ జాల యాదయ్య, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, కురాకుల లింగయ్య, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్, పీఈటీలు, కరాటే శిక్షణ మాస్టర్స్, రేపాక అనురాధ.శివ మండలంలోని వివిధ గ్రామాల విద్యార్థులు పాల్గొన్నారు.

## బీటి రోడ్డు పనులు ప్రారంభం



**బొమ్మలరామారం, మేజర్ న్యూస్:** మండలంలోని బోయిన్పల్లి గ్రామపంచాయతీ పరిధిలోని చందు తండా బీటి రోడ్డు పనులను గ్రామ సర్పంచ్ భూక్య రజిత రమేష్ నాయక్ బీటీ రోడ్డు పనులను ప్రారంభించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి చేయడం కోసం అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ వార్డ్ మెంబర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మహిళల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం: సర్పంచ్ నారబోయిన సతీష్



**మిర్యాలగూడ (వేములపల్లి) మేజర్ న్యూస్:** తెలంగాణలో మహిళల అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం కృత నిర్చయంతో పనిచేస్తుందని సల్కునూరు గ్రామపంచాయతీ సర్పంచ్ నారబోయిన సతీష్ అన్నారు. శనివారం వేము లపల్లి మండలం సల్కునూరు గ్రామంలో నూతనంగా నిర్మాణం చేపట్టనున్న ఇందిరా మహిళా శక్తి సంఘ బంధం కార్యాలయం భవన నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలం గాణలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేసి రేషన్ కార్డులను ఇంది రమ్మ ఇండ్లతోపాటు వడ్డీ లేని రుణాలు తదితర పథకాలను మహిళల పేరునే అమలు చేస్తుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకొని మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్ర మంలోగ్రామపంచాయతీ ఉప సర్పంచ్ రాచమల్ల చిన్న సైదులు,వార్డు మెంబర్లు వెలుగు ఎపిఎం ఎరుకల జానకి. సీసీ. విఓఏ లు సంఘం బంధం అధ్యక్షు రాలు బాలమ్మ,సంఘ బంధం మహిళలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పట్టణంలో అభివృద్ధి పనులకు శ్రీకారం



**రామన్నపేట,మేజర్ న్యూస్:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట పట్టణ కేంద్రంలో నూతన సర్పంచ్ గరిక సత్యనారాయణ పట్టణ కేంద్రంలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారుఈ సందర్భంగా సర్పంచ్ సత్యనారాయణ మాట్లాడుతూ రామన్నపేట పట్టణ కేంద్రాన్ని సుందరీకరణ చేస్తానని నగరికల్ శాసనసభ్యులు వేముల వీరేశం సహకారంతో పట్టణ అభివృద్ధికి పాల్పడతానని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో రోడ్డు వెంబడి ఎలాంటి డబ్బాలు కానీ చిరు వ్యాపారాలు గాని లేకుండా చూస్తామని పట్టణ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తామని మీడియా ముఖంగా తెలియజేశారు వీరి వెంట పాల్గొన్నవారు ఉప సర్పంచ్ మోటి రమేష్ గ్రామపంచాయతీ పాలకవర్గం పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి మౌలిక సదుపాయాల కల్పనే ప్రధాన లక్ష్యం



**మునుగోడు,మేజర్ న్యూస్:**గ్రామాభివృద్ధికి మౌలిక సదుపాయాల కల్పనే ప్రధాన లక్ష్యం అని చండూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుంభం చెన్నారెడ్డి, సింగారం గ్రామ సర్పంచ్ కుంభం అండాలు రవీందర్ రెడ్డిలు అన్నారు.శనివారం మండలంలోని సింగారం గ్రామంలోఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులతో మంజూరు అయిన నూతన సంఘం బంధం భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాభివృద్ధిలో భాగంగా సంఘం బంధం భవనం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ శాఖ ఏఈ పి.సతీష్ రెడ్డి,ఉప సర్పంచ్ ఉప్పునూతల వెంకటేశ్వర్లు,వార్డు సభ్యులు పగిళ్ల యాదమ్మ శ్రీనివాస్, గుర్రాల సురేష్, కోడి పుష్పమ్మ చంద్రయ్య,కోడి సుమలత అర్జున్, పిట్టల శ్రావణ్ కుమార్ కోడి సంఘ బంధం అధ్యక్షురాలు జంగం సైదమ్మ వివోఏ పిట్టల రఘు,కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమగోని రమేష్ కుంభం సురేందర్ రెడ్డి,కుంభం దయాకర్ రెడ్డి, కట్టముల శేఖర్ రెడ్డి,గజ్జల నరేందర్,పిట్టల వెంకన్న జంగం చంద్రశేఖర్, జినుకుంట్ల నరసింహ, కారోబార్ పిట్టల దయాకర్ మహిళలు పాల్గొన్నారు.

## గార్లపాటి వాసుదేవరావుకు ఆత్మీయ వీడ్కోలు




**చింతలపాలెం, మేజర్ న్యూస్** :చింతలపాలెంమండల రెవెన్యూ ఇని స్పక్టర్ (ఆర్ఐ)గా విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొం దిన గార్లపాటి వాసు దేవరావుకి చింతల పాలెంమండలంలోని రైతు వేదిక వద్ద ఆత్మీ య వీడ్కోలు కార్యక్ర మాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చింతలపాలెం తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది, గ్రామ పంచాయతీ అధికారులు , రెవెన్యూ సిబ్బంది పాల్గొని వాసుదేవరావు సేవలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా తహ‌సి ల్దార్లు సురేందర్ రెడ్డి, సోమపంగు సూరయ్య మాట్లాడుతూ... వాసుదేవ రావు తన ఉద్యోగ కాలంలో బాధ్యతాయుతంగా, నిష్ఠతో ప్రజాసేవ చేశారని ప్రశంసిం చారు. రెవెన్యూ వ్యవస్థలో అనేక కీలక బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి, అధికారులతో పాటు ప్రజల మన్ననలు పొందారని పేర్కొన్నారు. ఉద్యోగ జీవితంలో నిజాయితీ, క్రమశిక్షణ, ప్రజాప్రయోజనాన్ని ప్రధానంగా తీసుకుని విధులునిర్వర్తించిన వాసుదేవరావు సేవలు ఆదర్శనీయమనితెలి పారు. ఉద్యోగ విరమణ అనంతరం ఆరోగ్యంగా, ఆనందంగా జీవించాలని ఆకాం క్షించారు. అనంతరం కార్యాలయ సిబ్బంది, రెవెన్యూ ఉద్యోగులు వాసుదేవరావు కి శాలువాతో సత్కరించి, జ్ఞాపికలు అందజేసి ఆత్మీయంగా వీడ్కోలు పలికారు.

# చైర్మన్ పీఠంపై రెడ్డి సామాజికవర్గం కన్ను

**-తిరుమలగిరి మున్సిపల్ పీఠం కైవసమే లక్ష్యం**
**- ఒక్కటవుతున్న సామజిక వర్గం**
**- రోజు రోజుకు మారుతున్నా సమీకరణాలు**
**-ఒకేతాటిపై వివిధ పార్టీల నాయకులు**

తిరుమలగిరి, మేజర్ న్యూస్: తిరుమలగిరి మున్సిపల్ చైర్మన్ రిజర్వేషన్ జనరల్ కావడంతో తిరుమలగిరి మున్సిపాలిటీ లో రాజకీయలు ఒక్కసారిగా వేడె క్కాయి. జనరల్ రిజర్వేషన్ రావడంతో ఎన్నో సంవత్సరాలుగా అవకాశం కోసం ఎదురుచూస్తున్న రెడ్డి సామాజిక వర్గం ఎలాగైనా మున్సిపల్ చైర్మన్ పీఠం దక్కించుకోవాలని ఎత్తులు పై ఎత్తులు వేస్తున్నారు. ఏ పార్టీలో ఉన్నా సరే రెడ్డి సామాజిక వర్గానికే చైర్మన్ పీఠం కైపసం చేసుకునేలా ప్రయత్నాలు ముమ్మరంగా చేస్తున్నారు. అందుకోసం మున్సిపాలిటీలోని సామాజిక వర్గానికి చెందిన బడా నాయకులు, పెట్టుబడిదారులు, ఉన్నత స్థాయికి చెందినవారు రహ స్య సమావేశాలు ఏర్పాటు చేసి సామాజిక వర్గానికి చెందిన నాయకులను ఒక తాటిపైకి తెచ్చేలా ప్రయత్నాలు చేస్తున్నట్లు విశ్వసనియా సమాచారం. ఎలాగైనా తిరుమలగిరి మున్సిపాలిటీ చైర్మన్ పీఠం కైవసం చేసుకునేలా ప్రజా ప్రతినిధులతో,బడా నాయకులు ఎవరికి వారు వారి వారి పార్టీల అధిష్టానాలతో మంతనాలు ముమ్మరంగా కొనసాగిస్తున్నట్లు సమాచారం. ఇటీవల తుంగతుర్తి




శాసనసభ్యులు మందుల సామేల్ విలేకరుల సమావేశంలో జనరల్ రిజర్వేషన్ లలో రెడ్డిలకు చైర్మన్ పీఠం దక్కుతుందని చెప్పడంతో కాంగ్రెస్ పార్టీలోనే రెడ్డి సామాజిక వర్గ నాయకులకు ఆశలు బలంగా విరజిల్లాయి. దాంతో ఎలాగైనా తమకే చైర్మన్ పీఠం దక్కుతుందని కోటి ఆశలతో అభ్యర్థులు వారి వార్డులలో గెలిచేందుకు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. నాయకులు కన్న కలలు నిజం అవుతాయా?తిరుమలగిరి మున్సిపల్ చైర్మన్ పీఠం రెడ్డి సామాజిక వర్గానికి దక్కుతుందా? వేచి చూడాలి మరీ!

## కందిమళ్ళ వెంకట్ రెడ్డి ఔదార్యం..గ్రామపంచాయతీకి 2 గుంటల భూమి విరాళం

మిర్యాలగూడ (వేములపల్లి), మేజర్ న్యూస్:తనకువారసత్వంగాసంక్రమించిన రూ. 10 లక్షల విలువగల రెండు గుంటల భూమిని గ్రామ పంచాయతీ లో ఏర్పాటు చేయనున్న ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణం కోసం అందజేసి ఔదా ర్యం చూపాడు వేములపల్లి మండలం మొల్కపట్నం గ్రామానికి చెందిన అడ్వకేట్ కందిమల్ల వెంకట్ రెడ్డి.వివరాలలోకి వెళితే వేములపల్లి మండలం మొల్కపట్నం గ్రామానికిచెందినకందిమళ్ళ వెంకట్ రెడ్డి,మిర్యాలగూడలోన్యాయవాదిగా విధులు నిర్వహిస్తున్నాడు. తన స్వగ్రామంలో ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటుకు గ్రామపంచాయతీకార్యాలయం సమీపంలోతనకువారసత్వంగా వస్తున్న రెండు గుంటలు రూ.పది లక్షల విలువ కలిగిన నివాసభూమిని గ్రామపంచాయతీ కార్యాల యానికి అప్పగించారు.గ్రామంలో నూతనంగా నిర్మించనున్న మహిళా సంఘం భవన నిర్మాణానికి స్థలం కావాలని స్థానిక సర్పంచి జెర్రిపోతుల మౌనిక సురేందర్ కోరగా స్పందించిన కందిమళ్ళ వెంకట్ రెడ్డి మొల్కపట్నం గ్రామపంచాయతీకి విరాళం ఇస్తూ అగ్రిమెంట్ చేశారు. భూదాన అగ్రిమెంట్ పత్రాలను శనివారంమిర్యాలగూడ ఎమ్మెల్యేక్యాంపుకార్యాలయంలో శాసన సభ్యులు బత్తులలక్ష్మారెడ్డి చేతులమీదుగామొల్కపట్నంగ్రామపంచాయతీ సర్పంచ్



జెర్రిపోతుల మౌనిక సురేందర్, పంచాయతీ కార్యదర్శి స్వాతి ల కు అంద జేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ కందిమళ్ళ వెంకట్ రెడ్డి నిఅభినం దించారు. ఈకార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పాలన అధికారులకు రక్షణ కల్పించాలి



**బీబీనగర్,మేజర్,న్యూస్:** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంలో గ్రామ పాలన అధికారిగా విధులు నిర్వహిస్తున్న షేక్ అబ్బాస్‌తో పాటు కార్యాలయ సిబ్బందిపై అక్రమంగా దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాం డ్ చేస్తూ జిపిఓ ల సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు కుక్కల శ్రీనివాస్ ఆధ్వర్యంలో భోజన సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్య క్రమం చేపట్టి అనంతరం తహసిల్దార్ శ్యాంసుందర్ రెడ్డికి వినతి పత్రం అందజే శారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటువంటి ఘటనలు రాష్ట్ర వ్యాప్తం గా పునరావృతం కాకుండా గ్రామ పాలన అధికారులకు తగిన రక్షణ కల్పిం చాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. దాడికి పాల్పడిన దోషులకు కఠిన శిక్షలు విధించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ప్రజలు, అధికారుల మధ్య ఐక్యత మరింత బలపడాల్సిన అవ సరం ఉందని నాయకులు ఈ సంద?ర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గజం సత్తయ్య, ప్రధాన కార్యదర్శి చక్రపాణి, మండల అసోసియేట్ అభ్యర్థి నరసింహ, ఉపాధ్యక్షులు మౌనిక, శ్రీలత, రాజమణి, సుమిత్ర తో పాటు జిల్లా నాయకులు రమేష్, సుజాత,బాలమణి పాల్గొన్నారు.

## దిన దినాభివృద్ధి చెందుతున్న సూర్య తెలుగు దిన పత్రిక..

**రూరల్ సిఐ రాజశేఖర్, చివ్వెంల ఎస్ ఐ మహేశ్వర్**




చివ్వెంల,మేజర్ న్యూస్ఃసూర్య తెలుగు దిన పత్రిక దిన దినము అభివృద్ధి చెందుతుంది అని రూరల్ సిఐ రాజాశేఖర్, చివ్వేంల ఎస్ ఐ మహేశ్వర్ లు అన్నారు.శనివారం మండల కేంద్రంలోని స్థానిక పోలీసు స్టేషన్ కార్యాలయంలో నూతన సంవత్సర 2026 క్యాలెండర్ ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.రెండు తెలుగు రాష్ట్రాల తెలుగు ప్రజల మన్ననల పొంది ప్రజలకు ప్రభుత్వల కు వారధిగా ఉంటూ సేవలు అందిస్తున్న సూర్య తెలుగు దిన పత్రిక నేటికి 18 వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా సూర్య తెలుగు దిన పత్రిక యజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు.సూర్య తెలుగు దిన పత్రిక ప్రజా సమస్యల పరిష్కారానికి ఎంత గానో కృషి చేస్తూ ప్రజల సమస్యల ప్రభుత్వనికి చేరవేస్తూ ప్రభుత్వనికి ప్రజలకు వారధిగా పని చేస్తూ సేవలు అందిస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో గుంజాలూరు గ్రామ సర్పంచ్ బొల్లికొండ సైదులు,చివ్వేంల మండల సూర్య రిపోర్టర్ బొల్లికొండ సతీష్, కాంగ్రెస్ పార్టీ మాజీ ఉప సర్పంచ్ పెద్ది అంజయ్య గౌడ్,యడవెల్లి రాము,సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యా ఆరోగ్య పరంగా ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా



**మునుగోడు,మేజర్ న్యూస్:**విద్యా ఆరోగ్య పరంగా ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని బీరెల్లిగూడెం సర్పంచ్ దాసరి గోవర్ధన్ యాదవ్ అన్నారు. శనివారం మండలంలోని బీరెల్లిగూడెం గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో చిన్నా రులకు ఏర్పాటు చేసిన అక్షరాభ్యాసం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులకు అక్షరాభ్యాసం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారుల భవిష్యత్తే మా ప్రధాన లక్ష్యం అని తెలిపారు. 0--5 సంవత్సరాల వయస్సులోనే పిల్లలకు అక్షరాభ్యాసం చేయడం వల్ల వారి మానసిక వికాసం మెరుగవుతుందన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలు కేవలం భోజనం కోసం మా త్రమే కాకుండా, పిల్లల విద్యా ఆరోగ్యాలకు పునాది వేసే కేంద్రాలుగా మారాల న్నారు. గర్భిణీలు, బాలింతలు తప్పనిసరిగా అంగన్‌వాడీ సేవలను వినియోగిం చుకోవాలనీ కోరారు.అనంతరం అంగన్వాడి చిన్నారులకు తన సొంత ఖర్చులతో పలకలను అందజేయగా, దోటి ధనమ్మ అంగన్వాడీ కేంద్రానికి పప్పు కుక్కర్ ను అందజేశారు.నూతనంగా ఏర్పాటు చేసిన ఆరోగ్య లక్ష్మి కమిటీ ద్వారా మహిళల ఆరోగ్య సమస్యలపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దోటీ వెంకటేశ్వర్లు, గ్రామ పంచాయతీ కార్యదర్శి చిత్రం రమేష్, అంగన్వాడి కార్యకర్త కే.నిర్మల, ఆయా జి.యశోద, ఆశ వర్కర్ డి.మల్లేశ్వరి, గ్రామ పెద్దలు దాసరి రాములు, వెంపల మల్లయ్య, దాసరి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాలలో చిన్నారులకు అక్షరాభ్యాసం



**మాడ్గులపల్లి, మేజర్ న్యూస్:** ఐసీడీఎస్ దామచర్ల ప్రాజెక్టు పరిధిలోని మాడ్గులపల్లి మండలం చిరుమర్తి గ్రామం లోని అంగన్వాడి కేంద్రంలో సిడిపిఓ చంద్రకళ ఆదేశాల మేరకు శనివారం వసంత పంచమిని పురస్కరించుకొని పిల్లలకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో గ్రామపంచాయతీ సర్పంచ్ కూరెళ్ల నాగమణివెంకటాచారి, అంగన్వాడ సూపర్వైజర్ జె.నాగమణి ,ఉప సర్పంచ్ కరుణాకర్ రెడ్డి లు పాల్గొని మాట్లా డుతూ మూడేళ్లలోపు పిల్లలను అంగన్వాడి కేంద్రానికి పంపించాలని పిల్లలకు ఆటపాటల ద్వారా అక్షరాలు, కథలు, పాటలు ,నేర్పిస్తారని ఎల్కేజీ ,యూకేజీ, పాఠాలు చెబుతారని తల్లులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ సంద ర్భం గా ఉప సర్పంచ్ కరుణాకర్ రెడ్డి అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు అవసరమైన వస్తువులను కొనుగోలు చేసేందుకు రూ. 1,116 విరాళంగా అందజేశారు,నక్క లావణ్య పిల్లలకు పలకలు అందజేశారు. ఈ కార్యక్రమం లో గ్రామపంచాయతీ వార్డు సభ్యులు సత్యనారాయణ, శివాని ,శ్రీకాంత్, లావణ్య ,షేక్ శైరానాబేగం, కొండ ఎల్లమ్మ, నామ జానకమ్మ , అంగన్వాడి టీచర్లుజ్యోతి ,రుద్రమ్మ ,వెంకటమ్మ, ఆయాలు ప్రేమలత, నిర్మల,ఆశలు, కోటమ్మ, సరిత, తల్లులు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## చెస్ పోటీలో ఎంపికైన వేదశ్రీ



**మునగాల మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ స్కూల్ ఆవరణంలో శనివారం నిర్వహించిన మండల స్థాయి సీఎం కప్ మండల కేంద్రానికి చెందిన బంగారపు వేద శ్రీ ట్రినిటీ స్కూల్ అండర్ 15 చెస్ బాలి కల విభాగంలో నియోజకవర్గం ఎంపికైన వేదశ్రీని ట్రినిటీ స్కూల్ ప్రిన్సిపాల్

# నారగోని శంకర్ గౌడ్, కృష్ణగౌడ్‌కి ఘన సన్మానం

**హుజూర్ నగర్, మేజర్ న్యూస్:** యాదగిరిగుట్ట లో శనివారం కే ఎం గార్డెన్లో నారగోని శంకర్ గౌడ్, రిటైర్డ్ సీఐ కృష్ణ గౌడ్ కి ఘన సన్మానం చేశారు. గోప రాష్ట్ర బాడి జిల్లా సర్పంచులందరూ గౌడ ముఖ్య నేతలు సన్మానించడం జరిగినది గోప రాష్ట్ర అధ్యక్షులు బండి సాయన్న మాట్లాడుతూ ఎంతో మంచి మనసుతో కంఠమహేశ్వర స్వామి ఆలయాలకు విగ్రహాలుఇప్పటివరకు 216 విగ్రహాలు అందజేసిన నారగోని శంకర్ గౌడ్దైవత్వంతో విగ్రహాల దాతృత్వానికి శ్రీకారం చుట్టారు నీరజ, శంకర్ దంపతులు. భర్త పోలీస్ అధి కారి కాగా, ఆమె జూనియర్ వెటర్నరీ డాక్టర్ ఉద్యోగిగా పనిచేస్తు న్నారు. తాము సంపాదించిన దానిలో కొంత భాగాన్ని విగ్రహాలకు ఖర్చు చేస్తున్నారు.నలగొండ జిల్లా తిప్పర్తి మండలం సూరారం గ్రామానికిచెందిన నారగోని శంకర్, నీరజ దంపతులు 30ఏళ్లక్రితం ఉద్యోగరీత్యా సూర్యాపేట జిల్లా హుజూ ర్నగర్ వచ్చి స్థిరపడ్డారు. శంకర్ ఏఎస్ఐగా పనిచేస్తూ ఇటీవల రిటైర్డ్ ఐ స్వచ్ఛందవిగ్రహాలు అందజేస్తున్నారునారగోని నీరజ శంకర్ఉద్యోగ విరమణ చేశారు. నీరజ చిలుకూరుమండలం నారాయణపురంలో జూనియర్ వెటర్నరీ డాక్టర్గా పనిచేస్తున్నారు. తెలంగాణ,ఆంధ్రరాష్ట్రాల్లో ఎక్కడా కంఠ మహేశ్వరస్వామి దేవాలయం నిర్మించినా ఆఆలయాలకు విగ్రహాలను అందˊజేస్తున్నారు. 20 సంవత్సరాలుగా రెండు రాష్ట్రాల్లోని నల్లగొండ, దేవరకొండ, తెనాలి, కృష్ణా జిల్లా, సూర్యాపేట జిల్లా, ఖమ్మం, వైరా, గుంటూరు, పల్నాడు జిల్లాల పరిధిలో ఇప్పటివ రకు 216 కంఠమహేశ్వరస్వామి ఆలయాల్లో ప్రతిష్ఠించే విగ్రహాలను బహూకరించారు. బూరుగడ్డ, కుతుభాషాపురం, బక్క వంతలు గూడెం, మఠంపల్లి, శ్రీనివాసపురం, వెల్లటూరు కాలనీ, మల్లారెడ్డి గూడెం, మూసీడ్డు సింగారం, చిలుకూరు, కీతవారిగూడెం, పొలారం, కంఠ మహేశ్వర విగ్రహాలు అందించారుతెలుగు రాష్ట్రాల్లో భక్తులు కంఠమహే శ్వర స్వామి ఆల యాలు ఎక్కడ నిర్మించినా విగ్రహా లు అందిస్తారు. 20 ఏళ్లలో 216 విగ్రహాలను అందజేశాం. చిన్నప్పుడు తనతల్లిదండ్రులు చెప్పిన విధంగా తనకు వచ్చిన ఆదాయంలో కొంతభాగాన్ని దైవత్వానికి అందజేస్తున్నాం. కుటుంబ సభ్యులు సహకారంతోనే ఆధ్యాత్మికతకు ప్రాధాన్యం ఇస్తున్నాం నార గోని నీరజశంకర్, హుజూర్ నగర్ మండల పరిధిలోనిగ్రామాల్లో విగ్రహాలు అందజేశారు



.ఒకదేవాలయంలోకంఠమహేశ్వరస్వామి,సూరమాంబ, కౌండిన్య మహాముని, పోతురాజులు, వనమై సమ్మ, వన ఎల్లమ్మ, సందిశ్వరుడు, శివ లింగం, పానవరం, కలకోడిపుంజు లాంటి తొమ్మిదివిగ్రహాలు కలిపి సుమారు రూ.1.50 లక్షలు ఖర్చు చేసి ఆలయాలకు అందజేశారు. 30 ఏళ్ల క్రితం శంకర్ తల్లిదండ్రులు రాళ్లకు పూజలు చేస్తుండగాగౌడ కులస్థుల ఆరాధ్య దైవమైన కఠమహేశ్వరుడి చరిత్రను తెలుసుకొని విగ్రహాలను దానం చేయాలని నిర్ణయించుకున్నారు. ఏ ఊరిలోనైనా గీత కార్మికులు ఆలయం కడు తున్నామని వచ్చి అడిగితే లేదనకుండా విగ్ర హాలు అందజేస్తున్నారు విగ్రహా దాత కి గోప రాష్ట్ర బడి చేతుల మీదుగా ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలోగోపా రాష్ట్ర అధ్యక్షులు బండి సాయన్న గౌడ్,ప్రధాన కార్య దర్శి జీవీ శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు చెక్కిళ్ల మధుసూదన్ గౌడ్,ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎల్మకంటి మీరయ్య గౌడ్,జిల్లా అధ్యక్షులు దంతూరి కుమారస్వామి గౌడ్, జనరల్ సెక్రటరీ బాలరాజు గౌడ్,ట్రెజరీ నల్లమాస పవన్ కుమార్ గౌడ్, ఉపాధ్యక్షులు తిరుమల కృష్ణ గౌడ్,యమగాని బుగ్గయ్య గౌడ్, దంతాల ఆగయ్య గౌడ్,నల్ల మాస్ కుమార్ గౌడ్ గడ్డమీద చంద్రయ్య గౌడ్ మాజీ ఎంపీపీ ఏ .లక్ష్మీనారాయణ గౌడ్.,సర్పంచులు అరుణ. పచ్చిమట్ల,మదర్ గౌడ్,నీల శిరీష, ఓం ప్రకాష్ గౌడ్ పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి

భూదాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్:కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం ఏప్రిల్ 1 నుండి అమలు చేయబోతున్న నాలుగు లేబర్ కోడ్లు కార్మికుల పాలిట శాపాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐ.ఎఫ్.టీ.యూ. పోచంపల్లి నాయకులు పోతగల నరసింహఅన్నారు.శనివారము భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో నాలుగు లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మె సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా నరసింహ మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన 11 ఏళ్ల నుండి కార్మిక, విద్యార్థి, రైతు,మహిళ వ్యతిరేక విధానాలనే అమలు చేస్తూ, ఒక ప్రజా వ్యతిరేక పాలన కొనసాగిస్తున్న మోడీ బీజేపీ ప్రభుత్వం ఇవాళ కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను దూరం చేసి, కార్మికులను కార్పొరేట్లకు కట్టు బానిసలుగా మార్చే దుర్మార్గపు చర్యలు చేపట్టారనీ, అందులో భాగమే ఈ నాలుగు లేబర్ కోడ్లు అని, 44 చట్టాలుగా ఉన్న వాటిని 4 కోడ్లుగా మార్చి కార్మిక హక్కులను దూరం చేయబోతున్నాడని, ఈ కోడ్ల వల్ల 8 గంటల పని విధానం పోయి, 12, 16 గంటలపని విధానంముందుకొస్తుందని,యాజమాన్యం చెప్పినట్టుగా చేయక పోతే ఎలాంటి కారణం చూపకుండా పని నుండి తీసివేసి సౌకర్యం కల్పించారని, ఇలాంటి వాటిని అడ్డుకునేందుకు కార్మిక సంఘం పెట్టుకోవాలన్నా కూడా ఆ అవకాశం లేకుండా ఈ కొత్త కోడ్లు చేస్తున్నాయని, కార్మిక సంఘం పెట్టుకోవాలంటే ఆ సంఘంలో 300మంది ఉండాలనే నిబంధన ఉందని, కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేయాలన్నా కూడా ఆ సమ్మెకు 60రోజుల ముందు నోటీసు ఇవ్వాలని నిబంధనలు పెట్టారని, ఒక కార్మికుడు ప్రమాదవశాత్తు మరణించిన కూడా ఆ కార్మికునికి నష్టపరిహారం చెల్లించక




పోతే, కార్మిక సంఘం సమ్మె చేయాలన్నా కూడా 60 రోజుల ముందు నోటీసు ఇవ్వ డం అనేది జరగని పని అని ఇలాంటి ప్రమాదాల సమయంలో యాజమాన్యాలు తప్పించుకునేందుకు ఇది ఉపయోగపడుతుందని, కాబట్టి ఇలాంటి ఎన్నో కార్మిక వ్యతిరేక నిబంధనలు ఈ నాలుగు చట్టాల్లో రూపొందించుకున్నారని, ఈ చట్టాలు అమలు అయితే దేశంలో కార్మికులందరికీ తీవ్ర నష్టం జరుగుతుందని, ఈ చట్టాలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 12న అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా జరిగే కార్మిక సమ్మెను పోచంపల్లి పట్టణ, పరిసర ప్రాంతాల కార్మికులంతా విజయవంతం చేయాలని, ఈ సమ్మెకు సమస్త ప్రజలు మద్దతు తెలపాలని ఈ సందర్భంగా కోరారు.ఈ కార్యక్రమంలో పి వై ఎల్ జిల్లా కోశాధికారి పగడాల శివ, గోరుగంటి ముత్యాలు ,కొత్త బాబు యాదవ్ ,పందుల సత్తయ్య ,పోతగాళ్ల వెంకటమ్మ, పోతగల బాలయ్య ,చంద్రమ్మ పాల్గొన్నారు.

## ఆడబిడ్డకు అండగా ఆర్థిక సహాయం

**బీబీనగర్,మేజర్ న్యూస్:**గ్రామంలో జన్మించిన ఆడబిడ్డ కు అండగా ఉంటూ ఆర్థిక సహాయం అందజేస్తానని ఇటీవల ప్రకటించిన విధంగా మండలంలోని రహీం ఖాన్ గూడ సర్పంచ్ నవ్వ శృతి అరవింద్ ఇచ్చిన మాట ప్రకారం గ్రామానికి చెందిన బెజవాడ శ్రావణి – సాయి దంపతులకు జన్మించిన ఆడబిడ్డకు తన సొంత నిధుల నుంచి 5000 వేల నగదు సహాయాన్ని శనివారం చిన్నారి తల్లిదండ్రులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నోముల రాంరెడ్డి గ్రామ ఉప సర్పంచ్ మంచాల ప్రభాకర్ , వార్డు సభ్యులు ఎలిమినేటి శంకర్ రెడ్డి,కడమంచి నిర్మల నర్సింహా, మాజీ ఉప సర్పంచ్ రాపాక జంగయ్య యాదవ్, మాజీ గ్రామశాఖ అధ్యక్షులు అల్వాల కాటమయ్యగౌడ్, ఆలయ కమిటీ చైర్మన్ పంజాల విజయ్ కుమార్ గౌడ్, మాజీ కో ఆప్షన్ సభ్యులు అల్వాల దుర్గయ్య గౌడ్ పాల్గొన్నారు.



## శిక్షణ కోర్సులను యువత సద్వినియోగం చేసుకోవాలి




**భూదాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్ :**భూ దాన్పోచంపల్లి మం డల పరిధిలోని జలాల్ పురం గ్రామంలోని స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థలో గ్రామీణ నిరుద్యోగ యువతకు వివిధ కో ర్సుల కు ఉచిత శిక్షణతో పాటు హాస్టల్ వసతి , ఉచిత భోజన వసతి కల్పిం చనున్నట్లు సంస్థ చైర్మన్ ఎన్ కిషోర్ రెడ్డి శనివారము ప్రకటనలో తెలిపారు. కోర్సు వివరాలు ఎలక్ట్రిషన్ మరియు సోలార్ ఇన్స్టాలేషన్ కోర్సుకు గాను 6 నెలల కాలపరిమితి, విద్యార్హత ఐటిఐ పాస్, కంప్యూటర్ హార్డ్వేర్ , సీసీటీవీ ,సెల్ఫోన్ రిపేరింగ్ కోర్సు కు గాను 6నెలల కాల పరిమితి విద్యార్హత ఎస్ఎస్సి పాస్ ,టైలరింగ్ ఎంబ్రాయిడరి, జర్గోజి, క్విల్డ్ మేకింగ్ కోర్సు గాను ఆరు నెలల కాలపరిమితి విద్యార్హత 8వ తరగతి పాస్ అయి ఉండాలని అర్హత గల గ్రామీణ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అభ్యర్థులు అర్హత గల ఒరిజినల్ సర్టిఫికెట్స్, జిరాక్స్ సెట్, 2 పాస్ పోర్ట్ ఫోటోలు, ఆధార్ కార్డు, రేషన్ కార్డుల తో ఫిబ్రవరి 9న సంస్థలో జరిగే అడ్మిషన్ కౌన్సిలింగ్ కు హాజరు కావాలని వారు తెలిపారు. వివరాలకు ఫోన్ నెంబర్లు 9133908000, 9133908111, 9133908222, 9948466111 లను సంప్రదించాలని తెలిపారు.

## అన్నారం గ్రామకంఠం భూముల ఆక్రమణపై ఎంపీడీవో విచారణ



**తుంగతుర్తి, మేజర్ న్యూస్:** తుంగతుర్తి మండల కేంద్రంలోని అన్నారం గ్రామపంచాయతీ సభ్యుల ఫిర్యాదు నిమిత్తం శనివారం స్థానిక ఎంపీడీవో శేషు కుమార్ అన్నారం గ్రామ గ్రామకంఠం భూమి ఆక్రమణపై ఎ ిర్యాదు చేయగా దాని నిర్ధారణ నిమిత్తం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పరిశీలన అధికారిగా గ్రామానికి రావడం జరిగిందన్నారు.అనంతరం వారు మాట్లాడుతూ గ్రామ సర్పంచ్ కుంచాల శ్రీనివాస్ రెడ్డి సూర్యాపేట గ్రీవెన్స్ డే ప్రజావాణిలో భాగంగా గ్రామకంఠం భూమిని కొందరు ప్రైవేటు వ్యక్తులు దౌర్జన్యంగా కబ్జా చేసి ఆక్రమణకు గురైంది అంటూ రాతి కడీలు, క్లబ్ పేరుతో బోర్డు,ఇనుప తీగలతో పెన్సింగ్ తిప్పిన వివరాలను జిల్లా కలెక్టర్ కు పంచాయతీ పాలకవర్గం తరఫున రాతపూర్వకంగా ఆధారాలతో తెలియజేయడం జరిగిందన్నారు. అదేవిధంగా గ్రామ కార్యదర్శి రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పరిశీలన నిమిత్తం గ్రామానికి విచ్చేశానని పరిశీలన అనంతరం తన నివేదికను ఉన్నత అధికారులకు పంపిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సభ్యులు, మండల పంచాయతీ ఆఫీసర్ సందీప్ కుమార్ ,పంచాయతీ సెక్రటరీ రమేష్ ,గ్రామ పెద్దలు ,వివిధ రాజకీయ పార్టీల నాయకులు, యువజన సంఘాల నాయకులు ,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ చేరాల ప్రకాష్‌కు అమెరికన్ విస్డం బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్‌లో స్థానం



**భూదాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్:** ప్రముఖ జానపద గాయకుడు, రచయిత ఆదర్శ కళా నిలయం వ్యవస్థాపకుడు సంఘ సేవకుడు డాక్టర్ చేరాల ప్రకాష్ అమెరికన్ విస్డం బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ లో స్థానం దక్కించుకున్నారు. గత 29 సంవత్సరాలుగా కళా, సేవా రంగంలో ఆయన చేస్తున్న సేవలు గుర్తించి అమెరికన్ విస్డం బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ లో తమ పేరును నమోదు చేయడంతో పాటు శనివారం బెంగుళూరు సిటీ లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయనకు రికా ర్డును అందజేశారు. ఈ సందర్భంగా చేరాల ప్రకాష్ మాట్లాడుతూ సాంస్కృతిక రంగంలో చేసిన సేవకు గుర్తింపుగా తనకు ఈ రికార్డు లభించడం ఆనందగా ఉందన్నారు. ఈ స్పూర్తితో భవిష్యత్తులో మరింతగా ముందుకు వెళతాను అని ఆయన తెలిపారు.